# ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024 12 పేజీలు

కర్నూలు నంద్యాల

### ముస్లింలకు రాజకీయంలోనూ

# 4 శాతం రిజర్వేషన్లు

ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి
- ఎన్నికల ప్రచార సభలో సిఎం వైఎస్.జగన్
- స్థానిక సమస్యలను ప్రస్తావించని సిఎం

**ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జిల్లా సమస్యల పట్ల ఏమాత్ర ప్రస్తావన చేయలేదు. ముస్లిములకు సంక్షేమానికి 4శాతం రిజర్వేషన్లతోపాటు, రాజకీయ రంగంలోనూ 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు ఎస్‌బిఐ సర్కిల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభకు ఆయన హెలికాప్టర్ ద్వారా 11 గంటలకు ఎస్టీ బీసీ కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక నాయకులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు 11:30 గంటలకు బహిరంగ సభలో ప్రత్యేక వాహనంపైనుంచి మాట్లాడారు. ఆయన ప్రధానంగా రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటినే భవిష్యత్తులో కొనసాగిస్తామని చెప్పారు. జిల్లాలో పెండింగులో ఉన్న గుండ్రేవుల, వేదవతి, ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల గురించి ఏమాత్రం ప్రస్తావించలేదు. ముఖ్యంగా మూడు రాజధానుల ఏర్పాటు అంశం లో భాగంగా న్యాయ రాజధాని గురించి ఉచ్చరించకపోవడం గమనార్హం. కర్నూలు నగరంలో ప్రత్యేకించి తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించి ఎలాంటి హామీ ప్రజలకు ఇవ్వలేదు. జిల్లా అభివద్ధి పట్ల ముఖ్యమంత్రి ఏవైనా ప్రకటన చేస్తారా అన్న ఆసక్తితో ఉన్న ప్రజలను నిరుత్సాహపరిచింది. ముస్లిం మైనార్టీలకు రాష్ట్రంలో పెద్దపీట వేశామని నాలుగు శాతం రిజర్వేషన్ల విషయంలో వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. రాజకీయ రంగంలోనూ నాలుగు శాతం రిజర్వేషన్లను కేవలం విద్య రంగంలోనే కాదు రాజకీయ రంగంలోనూ అమలు చేస్తున్నామని చెప్పారు. ముస్లింలకు నష్టం కలిగించే సిఎఎ, ఎన్ఆర్‌సి, యుసిసి వంటి చట్టాలను ఎట్టి పరిస్థితుల్లో

వార్త 3లో

ప్రచారంలో భాగంగా పెద్దపాడులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు

# సంజీవయ్య స్మారక కేంద్రం అభివృద్ధి

- ఆ మూడు పార్టీలకు ఓటువేస్తే బిజెపికి వేసినట్లే - ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి
- సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు
- పెద్దపాడులో సిపిఎం అభ్యర్థికి గౌస్‌దేశాయ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్**

మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య స్మారక కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు పేర్కొన్నారు. గురువారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం దామోదరం సంజీవయ్య సొంతూరు పెద్దపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాణ్యం నియోజికవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు మద్దతుగా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో పి.మధుతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కర్నూలు న్యూసిటి కార్యదర్శి టి .రాముడు ఆధ్యక్షతన జరిగిన సభలో పి.మధు మాట్లాడారు. పదేళ్లలో బిజెపి చేసింది ఏమిలేకపోవడంతో ఇప్పుడు మతోన్మాద విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. రాష్ట్రంలో టిడిపి జనసేన, వైసిపిలకు ఓటువేస్తే బిజెపికి ఓటువేసినట్లేనని పేర్కొన్నారు. అందుకే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అయన విజ్ఞప్తి చేశారు. ఇటివల జరిగిన మూడు విడతల ఎన్నికలల్లో దేశవ్యాప్తంగా బిజెపికి అనుకూలంగా పోలింగ్ జరగలేదన్నారు. అందుకే ఇటివల కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్‌షా ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేస్తామని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారన్నారు. రామాలయ నిర్మాణం పేరుతో ఓట్లు దండుకునేందుకు అనేక చర్యలు తీసుకునారన్నారు. రాష్టంలో కూడా

వార్త 3లో

# ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కండి

- 13న ఓటర్లందరూ హక్కును వినియోగించుకోవాలి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ - జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

**ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్**

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగులో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 2204 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేశామని,ప్రతి పోలింగ్ స్టేషన్లో వెబ్ కాస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు ర్యాంపులు, డ్రింకింగ్ వాటర్, కూర్చోవడానికి కుర్చీలను, వాష్ రూములు, వృద్ధుల కొరకు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ప్రతి లొకేషన్‌లో ఉచిత మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేసి అవసరమైన మెడిసిన్స్ కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని, క్యూలైన్లలో గర్భిణీలు, దివ్యాంగులు ఉన్నట్లయితే వారికి అక్కడే ఉన్న ఎన్ఎస్ఎస్ లేదా ఎన్‌సిసి వారు సహాయకారిగా ఉండి ఓటు వేయిస్తారన్నారు. 20 లక్షల 50 వేల మంది ఓటర్లకు గాను 20 లక్షల 5000 మందికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామన్నారు. 45,000 మందికి స్లిప్పులు పంపిణీ చేయవలసిందని, వీటిని కూడా రేపటి లోపల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. 2204 పోలింగ్ స్టేషన్లలో మండలానికి ఒక మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని మొత్తం 28 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో 40 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 2204 పోలింగ్ స్టేషన్లలో 18 వల్నరబుల్ పోలింగ్ స్టేషన్స్, 320 క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లు మొత్తం 338 ఉన్నాయని ఇందులో అదనపు మైక్రో అబ్జర్వర్స్ ఉంటారన్నారు. విధులు నిర్వహించే

వార్త 3లో

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి డాక్టర్ సృజన. చిత్రంలో ఎస్పీ కృష్ణకాంత్

## పోస్టల్ బ్యాలెట్‌కు 87.81 శాతం పోలింగ్

**ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల విధుల నిర్వహణలో ఉన్నటువంటి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును గురువారం చివరి రోజు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా కర్నూలు జిల్లాలో మొత్తం 87.81 శాతం పోలింగ్ జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ తో పాటు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23612 మంది దరఖాస్తు చేసుకోగా 20733 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు

### పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి

# మద్యం అమ్మకాలు బంద్

- మద్యం షాపులు, బార్‌లు, రెస్టారెంట్లు మూసివేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఎన్నికల దృష్ట్యా ఈ నెల 11వ తేదీ నుండి 13వ తేదీ పోలింగ్ సమయం ముగిసే వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లతో సహా అన్ని దుకాణాలు మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు ఎక్సైజ్, సెబ్, పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృదాలను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి డ్రై డే అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో 48 గంటల ముందు నుండి మద్యం, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పూర్తి నిషేధం అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ మద్యం తరలించే సమస్యాత్మక రూట్ల వివరాలను సంబంధిత అధికారులకు

వార్త 3లో

# వెన్నుపోటు పొడిచే అలవాటు మీదే..

**- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి**

**ప్రజాశక్తి - కౌతాళం**

'టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి. వెన్నుపోటు పొడిచే అలవాటు మీదే' అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి హెచ్చరించారు. గురువారం కౌతాళంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత టిడిపి నాయకులు కోల్పోయారన్నారు. నియోజకవర్గంలో టిడిపి నాయకులు కళ్లు మూసుకుని తిరుగుతున్నట్లు ఉందన్నారు. వైసిపి హయాంలో వేసిన రోడ్లు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు, పాఠశాలలు చూసి మాట్లాడాలన్నారు. వాల్మీకులంటూ వాల్మీకి ఓట్ల కోసం తిరగడం కాదని, గతంలో వాల్మీకుడైన దళవాయి రామయ్యకు టికెట్ వస్తే మీ తండ్రి రామ్ రెడ్డి ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. వైసిపిలో కూడా వాల్మీకి సోదరుడు బివై.రామయ్యకు ఎంపీ టికెట్ ఇచ్చినట్లు తెలిపారు. అంతకుముందు వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, దేశాయ్ యూత్ ఆధ్వర్యంలో గజమాలతో భారీ స్వాగతం పలికారు. మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, దాట్ల కృష్ణంరాజు, ఎంపిపి అమ్రేష్, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్, అవతారం, సుబ్బరాజు చౌదరి, బసవరాజ్, వడ్డే రాముడు, రాఘవేంద్ర రెడ్డి, అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

# జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

**- విరుపాక్షి కుమారుడు చంద్రశేఖర్**

**ప్రజాశక్తి - ఆస్పరి**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి కుమారుడు చంద్రశేఖర్, వైసిపి ఆలూరు తాలూకా నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మసాలా పద్మజ తెలిపారు. గురువారం మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో సర్పంచి హరికృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపిటిసి మౌనిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి బాణసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీశివయోగి సిద్ధరామేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. వైసిపి అధికారంలోకి వస్తే వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందిస్తామని చెప్పారు. జడ్‌పిటిసి దొరబాబు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, నాయకుల దత్తాత్రేయ రెడ్డి పాల్గొన్నారు.

ఈవిఎంలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

# ఆలూరులో టిడిపి జెండాను ఎగురవేద్దాం

**- మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్**

**ప్రజాశక్తి - దేవనకొండ**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నాయకులు కలిసికట్టుగా గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించి టిడిపి జెండా ఎగురవేద్దామని మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్ కోరారు. గురువారం టిడిపి దేవనకొండ కార్యాలయం ఆవరణలో టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ కుమారుడు గిరి మల్లేష్‌తో కలిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు ఈ ఎన్నికల్లో పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. టిడిపికి కంచుకోటగా ఉన్న దేవనకొండ మండలం ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు అత్యధిక మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కెఇ.ప్రభాకర్ తనయుడు రుద్ర గౌడ్, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, ఈదుల దేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, రాందాస్ గౌడ్, మల్లయ్య, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, వెంకట స్వామి గౌడ్, బండ్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్

# పెద్దకడబూరులో వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి - పెద్దకడబూరు**

వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం వైసిపి నాయకులు పెద్దకడబూరులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రియాంక, అనసూయమ్మ, వీణమ్మ, కుమారి, ఎంపిపి శ్రీవిద్య, జడ్‌పిటిసి రాజేశ్వరి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న ప్రచారం చేపట్టారు. నవరత్నాలు సక్రమంగా అందాలంటే మరోసారి వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి నాయకులు చెప్పే అభద్దాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, ప్రజల కోసం పనిచేసే వైసిపిని ఆదరించాలని అభ్యర్థించారు. వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, సర్పంచి రామాంజనేయులు, విజయేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, శాంతిరాజు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

# వేదవతి నిర్మాణమే ధ్యేయం

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్**

**ప్రజాశక్తి - హాలహర్వి**

నియోజకవర్గానికి తాగు, సాగునీటి కోసం వేదవతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే తన ధ్యేయమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని గూళ్యం గ్రామంలో జరిగిన సభలో వీరభద్ర గౌడ్, జనసేన ఇన్‌ఛార్జీ వెంకప్ప మాట్లాడారు. రాష్ట్రం, ఆలూరులో టిడిపి అధికారం చేపట్టబోతుందని తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తామని, రైతులకు సాగునీరు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. మండల కన్వీనర్ సుధాకర్, మండల క్లస్టర్ పాల్ రెడ్డి, బిజెపి కన్వీనర్ బసవరాజు పాల్గొన్నారు.

# జోరుగా టిడిపి ప్రచారం

**పెద్దకడబూరు :** టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి గెలుపు కోసం గురువారం ప్రచారం నిర్వహించారు. పెద్దకడ బూరులో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, నరవ శశిరేఖ ఆధ్వర్యం లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఒక్క అవకాశం టిడిపికి ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని ప్రజలకు తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘ వేంద్ర రెడ్డికి ఓటు వేయాలని కోరారు. టిడిపి నాయకులు మల్లికార్జున, ఏసేపు, అంజినయ్య, నరసన్న, వీరేష్ గౌడ్, తాయప్ప, దాసప్పరెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.


FORMAT C-1

**(DECLARATION ABOUT CRIMINAL CASES)**

As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. VS Union of India & Anr.)

NAME AND ADRESS OF CANDIDATE: **ADINARAYANA REDDY KAPPETA** S/o NARAYANA REDDY KAPPETA D.No. 25-236-7Y1, RAMANATHAREDDY NAGAR, NEAR RYTUBAZAR, NANDYAL.

NAME OF THE POLITICAL PARTY : **NABA BHARATA NIRMANA SEVA PARTY**

NAME OF THE ELECTION : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBL, ANDHRA PRADESH**

NAME OF THE COUNSTITUENCY : **139-NANDYAL ASSEMBLY COUNSITUENCY**

I **ADINARAYANA REDDY KAPPETA** a candidate for the above mentioned election declare for public information the following details about my criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFMC NANDYAL | PRC.37/2023 | Pending | Section 147,148,341, 427,307,323, 506,109R/W 149IPC Rioting and others |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NO | NO | NO | NO |

**Sd/- ADINARAYANA REDDY KAPPETA**
**139-NANDYAL ASSEMBLY COUNSITUENCY**

FORMAT C-1

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court W.P.(Civil) No.538 of 2011(Public Interest Foundation & Ors Vs. Union of India & Anr)

Name of the address of the Candidate **DESAI GOUSE DESAI** S/o Late KHADER DESAI D, Aged 55 Years, resident of H.No.38-162, Minchin Bazar, Kurnool, Kurnool District, A.P. (Old address) & H.No.38- 2-280, Minchin Bazar, Kurnool, Kurnool District, (Present Address) Pin.518001, Andhra Pradesh.

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) (CPI (M)**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH**

Name of constituency : **138-PANYAM ASSEMBLY CONSTITUENCY,**

I **DESAI GOUSE DESAI** (Name of candidate, a candidate for the above Mentioned Election, declare for Public information the following my criminal antecedents): (A) Pending Criminal Cases.

| SI. No. | Name of Court | Case No. and dated | Status of case | Section(s) of Acts Concerned and Brief Description of Offence(s) |
|---|---|---|---|---|
| 1. | Crime No.51/2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist. | SC. No. 137/2016 Dt. 25-11-2023 | Case on Court Trail | U/Sec.353, 354, 506, 509 r/w 34 IPC Kurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc., |
| 2. | Crime No.172/2019 of Kurnool II Town PS, VI Addl. Dist. Sessions Judge Cum SC ST Court, Kurnool | SC/ST/SC No.163/ 2020 | Case on Court Summon | U/Sec.447, 506 r/w 34 IPC & Sec.3(i)(r), 3(1) (s) SC ST (POA) Act Allegation against mecriminal trespass, crl. intimidation, abuse in the name of caste in public etc., |
| 3. | Crime No.393/2020 of Kurnool II Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool | C.C. No.1576/ 2021 Dt. 27-7-2021 | Case on Court summons | U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc., |
| 4. | Crime No.414/17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool | CC 238/2018 27-11-2018 | Case on Court summons | U/Sec.143, 188, 341, 353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly, disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc., |

(B) Details about Cases of convocation for criminal Offences

| Sl | Name of Court and Date(s) of Order (s) | Description of Offence(s) and Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Nil | Nil | Nil |

**Sd/- DESAI GOUSE DESAI, MLA Contesting Candidate,**
**138- PANYAM ASSEMBLY CONSTITUENCY,**

## 4 శాతం రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి...

బలపరచమని, ముస్లింలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కాలని కోరారు. స్థానికంగా కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంతియాజ్ ఉన్నత చదువులు చదివి ఐఎఎస్ అధికారిగా తన పదవిని స్వచ్ఛందంగా వదులుకొని ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అవినీతి మరకలు లేని ఇంతియాజ్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. పేద వర్గాల నుంచి వచ్చిన బిసి నాయకుడు బివై రామయ్యకు ఎంపీగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను రాజకీయాల్లోకి ఆహ్వానించారని, జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని చూసి వైసిపి లోకి చేరానన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మనిషి అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారన్నారు. మహిళలకు చేయూత, భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ప్రభుత్వాన్ని ఇంటిగుమ్మం ముందుకు సెక్రటేరియట్ వాలంటరీ వ్యవస్థ ద్వారా తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో కర్నూలు అసెంబ్లీ స్థానాన్ని ముఖ్యమంత్రికి గిఫ్టుగా అందజేయాలన్నారు. కర్నూలు పార్లమెంటు వైసిపి అభ్యర్థి బి వై రామయ్య మాట్లాడుతూ... కర్నూలు గడ్డ వైసిపికి అడ్డా అని మళ్ళీ 2019లో మాదిరిగానే 14 ఎమ్మెల్యే స్థానాలు రెండు ఎంపీ స్థానాలను ముఖ్యమంత్రి కి గెలిచి గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. పూలే అంబేద్కర్ గాంధీ ఆశయాల శిల్పం జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఎమ్మెల్యే ఎంఎ ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ... ఇంతియాజ్‌బాషా మంచి మనిషి అని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత నగర ప్రజలపై ఉందన్నారు. బివై రామయ్య నిత్యం స్థానికంగా ప్రజల మధ్య ఉండే వ్యక్తి అని సమస్యలు పరిష్కారం కావాలంటే వైసిపికి ఓటేయాలని అన్నారు. టిడిపికి ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లేనని అన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే బిజెపితో ఉంటూ మరోవైపు ముస్లింలకు న్యాయం చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో పేదలను అష్ట కష్టాలపాలు చేసిందన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, వైసిపి రాయలసీమ కోఆర్డినేటర్ పొన్నం రామ సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు సిట్రా సత్యనారాయణమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి, కెడిసిసి చైర్మన్ ఎస్వి. విజయ మనోహరి, వైసిపి రాష్ట్ర నాయకులు అహ్మద్ అలీ ఖాన్, గడ్డం రామకృష్ణ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సంజీవయ్య స్మారక కేంద్రం అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన కూడా తోడు దొంగలేనన్నారు. వైసిపి ప్రభుత్వం దేశంలో ఏరాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అమలు చేస్తున్న రాష్ట్రం మనదేనని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఐదేళ్లకాలంలో ఇసుక, మద్యం దోపిడీ పేరుతో పెద్ద ఎత్తున అక్రమార్జన చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కూడా గత ఐదేళ్లపాలనలో అంతా దోపిడీ చేశారన్నారు. అందుకే ఇలాంటి పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థును గెలిపించాలని కోరారు. పెద్దపాడులోని దామోదరం సంజీవయ్య స్మారక కేంద్రం అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడుతామని ఆయన పేర్కొన్నారు. తమ అభ్యర్థి డి.గౌనిదేశాయ్‌తోపాటు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహయాదవ్‌లను గెలిపించాలని కోరారు.

### భూబకాసురుడు నుండి కాపాడుతాం :కెపిఆర్

ఈ సందర్భంగా కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో భూబకాసురుడి నుండి ప్రజలను కాపాడే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. కల్లూరు అర్బన్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సిపిఎం పోరాటంచేస్తుందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సి.గోవిందు, ఎండి అంజిబాబు, ఎస్.అలివేలమ్మ, సి.గురుశేఖర్, లక్ష్మన్న, ఎండి ఆనంద్‌బాబు, నగర నాయకులు రాజశేఖర్, అబ్దుల్‌దేశాయ్, నయీమ్, గోపాల్, సత్యం, జమ్మన్న, రఫీక్, స్థానిక నాయకులు బట్టిమద్దిలేటి, గోపి, మేస్త్రీ నాగరాజు, వేర్‌హౌస్ మద్దిలేటి, ఎర్రనాగరాజు, మౌలాలి, గోవింద చక్రపాణి, శేఖర్, పరశురాం, మహేశ్ ఆటోయూనియన్ నాయకులు ప్రభాకర్, శ్రీరాములు, మురళి, మద్దిలేటి, ఈశ్వర్, షాలు డప్పుకళాకారులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

## పెండింగ్ రిజర్వాయర్లను పూర్తి చేస్తాం

**- జెబిపి అభ్యర్థి షేక్షా వలీ**

**ప్రజాశక్తి - ఆలూరు**

పెండింగ్‌లో ఉన్న వేదవతి, నగరడోన రిజర్వాయర్లను పూర్తి చేసి ఆలూరు ప్రాంతానికి సాగు, తాగు నీరు అందిస్తామని జై భారత్ పార్టీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రొఫెసర్ షేక్షా వలీ తెలిపారు. గురువారం ఆలూరు అతిథి హోటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 3న ఎల్లార్తిలో ప్రచారం మొదలు పెట్టి ప్రజల చెంతకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నానని తెలిపారు. ప్రతి గ్రామంలో 10 నుంచి 15 రోజులకోసారి తాగు నీరందుతోందని చెప్పారు. వ్యవసాయానికి సాగు నీరు లేక ఇళ్లకు తాళాలు వేసి వలసలు వెళ్లిన కుటుంబాలు చాలా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాలు, పాలకులు స్వంత ప్రయోజనాల కోసం ఆలూరు ప్రాంతాన్ని ఎడారిగా మార్చారని విమర్శించారు. విద్యావేత్తలైన జెడి.లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ పార్టీ తరపున తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సాగు, తాగునీరు, జింకల పార్కు పూర్తి చేస్తానని తెలిపారు. నియోజకవర్గానికి భారీ పరిశ్రమ, మండలానికి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్మిస్తామన్నారు. జై భారత్ పార్టీ ఆలూరు ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి సుంకర శ్రీధర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న షేక్షావలీ

## వీరభద్రగౌడ్‌ను గెలిపించుకుందాం

**- టిడిపికి వీరశైవ లింగాయత్‌ల మద్దతు**

**- రాష్ట్ర వీరశైవ సాధికార సమితి కన్వీనర్ శివరాజు**

**ప్రజాశక్తి - దేవనకొండ**

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వీరశైవ లింగాయత్‌లకు తగు ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా వీరశైవ లింగాయత్‌కు చెందిన వీరభద్ర గౌడ్‌కు టికెట్ కేటాయించడం సంతోషంగా ఉందని, సార్వత్రిక ఎన్నికల్లో వీరభద్రగౌడ్‌ను గెలిపించుకుంటామని రాష్ట్ర వీరశైవ సాధికారిక సమితి కన్వీనర్ శివరాజు తెలిపారు. గురువారం దేవనకొండలోని శ్రీలక్ష్మీ రంగా కళ్యాణ మండపంలో వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వీరశైవ లింగాయత్‌లు టిడిపికి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. వీరశైవ లింగాయత్‌లకు శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్, ఓబీసీలో చేర్చడం, బసవ భవనం, అన్ని శైవక్షేత్రాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబును కోరినట్లు చెప్పారు. అందుకు సమ్మతించడంతో ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ ఐక్యవేదిక అధ్యక్షులు మల్లికార్జున, ఐక్య సమితి సభ్యులు గణేష్, సభ్యులు సురేష్ బాబు, కుమార్ గౌడ్, భీమన్న గౌడ్, యువరాజు, ఆకుల వీరేష్, జగదీష్, మహేష్, రుద్ర పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివరాజు

## జోరుగా వైసిపి ప్రచారం

**ప్రజాశక్తి - నందవరం**

పోలింగ్ సమయం సమీపిస్తుండడంతో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గురువారం నందవరంలో మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో బుట్టా ప్రతుల్, 3, 4వ వార్డుల్లో వైసిపి సీనియర్ నాయకులు లింగమూర్తి, చుక్క మల్లేష్, మాచాపురంలో కోటేశ్వర్, గాలెన్న, ఇబ్రహీంపురంలో సకరప్ప, నాగేశ్వర రెడ్డి, డీలర్ రాముడు, ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. అలాగే గంగవరంలో రఘునాథ్, నాగలదిన్నెలో రాజేష్, అత్తావుల్లా, తిమ్మప్ప, ఈరన్నలు ప్రచారం నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

**- వామపక్ష నాయకులు**

**ప్రజాశక్తి- దేవనకొండ**

ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్‌ను, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కిషోర్‌ను గెలిపించాలని వామపక్ష నాయకులు వీరశేఖర్, నరసారావు కోరారు. ఇండియా వేదిక అభ్యర్థులకు మద్దతుగా గురువారం మండలంలోని కుంకనూరు, పొట్లపాడు, అలారుదిన్నె, వరిముక్కల, కరివేముల, పాలకుర్తి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసులు, అశోక్, యూసుఫ్ బాష పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

## ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కండి

మొదటి పేజీ తరువాయి...

సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు తీసుకెళ్లడానికి వాహనాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే మూడు పర్యాయాలు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ డే కంటే ముందు రోజు అక్కడికి చేరుకుంటారని, వారికి భోజనం, టిఫిన్, స్నాక్స్ అన్నీ డిఇఒ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఇవిఎంలు ఉన్నాయని వాటిని రాండమైజేషన్ చేసి నియోజకవర్గాలకు పంపామన్నారు. పోలింగ్ డే రోజు ప్రతి నియోజకవర్గానికి ఇవిఎంల పర్యవేక్షణ గాను ముగ్గురు బెల్ ఇంజనీర్లను కూడా ఉంటారని అన్నారు. పోలింగ్ అయిన తర్వాత అన్ని నియోజకవర్గాల్లోని ఓటింగ్ యంత్రాలు రాయలసీమ యూనివర్సిటీకి చేరుస్తామన్నారు. 11వ తేదీ సాయంకాలం 6:00 గంటలకి ప్రచారాలు ముగించాలన్నారు. 7 గంటల నుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. 11 వ తారీకు నుండి 13వ తారీకు రాత్రి వరకు ఎలాంటి మద్యం షాపులు అమ్మకాలు జరపరాదన్నారు. 13న లోకల్ హాలిడే కూడా ప్రకటించామన్నారు. ఆరోజు ఓటర్లందరూ ఓటు వేసేలా మోటివేట్ చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు మూడు వాహనాల కంటే ఎక్కువ వాహనాలను అనుమతించబోమని అన్నారు. వాహనంలో కూడా ఐదు కంటే ఎక్కువ మంది ప్రయాణించరాదన్నారు. పోలింగ్ డే రోజు, పోలింగ్ డే కంటే ముందు రోజు పత్రికల్లో మాత్రమే యాడ్స్ (ప్రకటనలు) వేసుకోవచ్చు కానీ సర్టిఫికేషన్ తీసుకొని యాడ్స్ చేసుకోవాలని, ఎలక్ట్రానిక్ మీడియాలో మాత్రం యాడ్స్ ఇవ్వరాదని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటును ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా వినియోగించుకుంటున్నారని ఈ అవకాశం ఈరోజుతో ముగుస్తుందన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ రోజు కూడా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేకంగా నిఘాపెట్టామన్నారు. పోలింగ్ ప్రక్రియను మొత్తం వెబ్ కాస్టింగ్ ద్వారా స్థిరీకరిస్తామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## మద్యం అమ్మకాలు బంద్

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వాలని అడిషనల్ ఎస్పీ రమణ కుమార్‌కు సూచించారు. రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని, నగదు, మద్యం, వస్తువుల పంపిణీలపై దృష్టి సారించి నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్, డిటిడబ్ల్యు వెంకట శివప్రసాద్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రచారానికి అనూహ్య స్పందన

**- కాంగ్రెస్ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్**

**ప్రజాశక్తి - ఆలూరు**

గ్రామాల్లో తాము నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోందని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన ప్రచారం, ఎన్నికల మేనిఫెస్టో తదితర విషయాలపై ప్రజాశక్తితో మాట్లాడారు.

**ఎన్నికల ప్రచారంలో ప్రజలు ఎలాంటి సమస్యలు మీ దృష్టికి తీసుకొస్తున్నారు..?**

**నవీన్ కిషోర్ :** గ్రామాల్లో నేటికీ తాగేందుకు నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మేము వెళ్లిన చాలా గ్రామాల్లో ప్రజలు నీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లో నేటికీ రోడ్డు సౌకర్యం లేదు. వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ప్రజలు సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు.

**పార్టీ మేనిఫెస్టోతో పాటు మీ సొంత ఎజెండా ఏమిటి..?**

**నవీన్ కిషోర్ :** కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు కాంగ్రెస్ గ్యారెంటీల పేరిట ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రాష్ట్రానికి పదేళ్ల ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి రూ.5 లక్షలతో ఇల్లు, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో పంటకు మద్దతు ధర, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇలా ఎన్నో పథకాలను మేనిఫెస్టోలో పొందు పరిచారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ మంచి నీటి సౌకర్యం కల్పిస్తూ, పెండింగ్‌లో ఉన్న వేదవతి, నగరడోన రిజర్వాయర్లను పూర్తి చేయించి ఆలూరు ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీరు అందించేందుకు కృషి చేస్తాను.

**ప్రచారం ఎలా సాగుతోంది..?**

**నవీన్ కిషోర్ :** గ్రామాల్లో మేము నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసిన పనులను ప్రజలు నేటికీ గుర్తిస్తున్నారు. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలని ఎంతో మంది పెద్దలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

**ప్రచారంలో మీకు కలిసొచ్చే అంశాలేవి..?**

**నవీన్ కిషోర్ :** మేము నిర్వహిస్తున్న ప్రచారంలో వామపక్షాల మద్దతు ఎంతో కీలకంగా ఉంది. నేను గతంలో ఇతర పార్టీల్లో ఉన్నప్పుడు నియోజక వర్గంలోని సమస్యల పట్ల అవగాహన ఉండడం వల్ల కలిసొచ్చే అంశాలు.

# బీవీతోనే మండలాభివృద్ధి

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ**

**ప్రజాశక్తి - నందవరం**

మండలంలోని ఏ గ్రామమైనా అభివృద్ధి చెందిందంటే అది కేవలం తన తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి, తాను చేసిన పనులేనని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం నందవరంతో పాటు బాపురం, జగ్గాపురం, ధర్మపురం, హాలహర్వి, నది కైరవాడి, చిన్నకొత్తిలి గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల ముందు పెంచుతూ పోతానంటే పేదల ఆదాయాన్ని పెంచుతూ పోతారని అనుకున్నారని తెలిపారు. గెలిచిన తర్వాత తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, ఇసుక, పెట్రోల్, మద్యంపై ధరలు పెంచిన జగన్ ఆదాయాన్ని పెంచుకున్నారని విమర్శించారు. అలాగే నందవరం మండలంలో తన తండ్రి బీవీ.మోహన్ రెడ్డి ఇచ్చిన పట్టాలు, స్థలాలే ఉన్నాయని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఒక్క స్థలాన్ని కూడా కొని పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక 'నన్ను చూసి కాదు.. జగన్ చూసి ఓటు వేయాల'ని అంటున్నారని, కానీ జగన్ సొంత చెల్లెలు షర్మిలమ్మ జగన్‌కు ఓటు వేయవద్దని కొంగుచాపి అడుతున్నారని తెలిపారు. 'మరి మీకెలా ఓటు వేయాల'ని బుట్టా రేణుకను ప్రశ్నించారు. టిడిపి సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, మాధవ్ రావు దేశాయ్, నాగరాజ్ గౌడ్, పుష్పవతి, గురురాజ్ దేశాయ్, రఘు మూర్తి, ఖాసీం వలీ, ఐటిడిపి వీరేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మీ, వీరారెడ్డి, గోపాల్, రైస్ మిల్ నారాయణ రెడ్డి, బజారి, నరసింహులు, ఈరన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బీవీ

# బాలనాగిరెడ్డిని గెలిపించండి

**- వైసిపి నాయకులు ప్రియాంక రెడ్డి**

**ప్రజాశక్తి - మంత్రాలయం**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.బాలనాగిరెడ్డిని, కర్నూలు ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని వైసిపి నియోజకవర్గ మహిళా నాయకులు ప్రియాంక రెడ్డి, అనుషారెడ్డి, కుమారి రెడ్డి, వీణారెడ్డి, మమత ప్రజలను కోరారు. గురువారం మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ సివి.విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచి అంజిని, ఉప సర్పంచి వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు రామాంజనేయులు, మాజీ సర్పంచి అల్లింగప్ప, గంగుల వెంకటేష్ పాల్గొన్నారు.

**అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన సమస్యలను పరిష్కరిస్తాం**

**- వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి**

జూన్ 4న వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మిగిలిన సమస్యలను ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల సహాయ, సహకారాలతో పరిష్కరిస్తామని వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి ఆదే శాల మేరకు స్థానిక రామచంద్ర నగర్‌లో, ఉపాధి పని జరిగే ప్రదేశంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో రామచంద్ర నగర్, సుజయింద్ర నగర్‌లో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, బొంబాయి శివ ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీకృష్ణ రాజు దొర**

**ప్రజాశక్తి - కోసిగి**

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలూ అభివృద్ధి చెందుతాయని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్.మురళీకృష్ణ రాజు దొర తెలిపారు. గురువారం కోసిగిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకూ సంవత్సరానికి రూ.లక్ష అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందిస్తామని, నియోజకవర్గంలో ప్రతి గ్రామానికీ తాగునీటి కోసం ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ఇండియా వేదిక బలపరిచిన మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్.మురళీకృష్ణ రాజు దొర, కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు రాజ్ సోమనాథ్ నాయక్, రాజ్ హర్షవర్ధన్ నాయక్, రాజ్ స్వామి, విష్ణుప్రకాష్, సురేంద్ర నాయక్, శివరాజ్ నాయక్, సిపిఎం నాయకులు కె.రాముడు, కె.వీరేష్, సిపిఐ నాయకులు గోపాల్, తాయన్న, ఉల్లిగయ్య పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఇండియా వేదిక నాయకులు

ఓటు వేస్తున్న ఉద్యోగి

# ముగిసిన పోస్టల్ బ్యాలెట్

**- 1,698 మంది ఓటు హక్కు వినియోగం**

**ప్రజాశక్తి - ఆదోని**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురువారం ముగిసిందని ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ తెలిపారు. గురువారం నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో చివరి రోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ద్వారా ఆదోని నియోజకవర్గంలో 28 ఓటు మంది హక్కు వినియోగించుకున్నారు. ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ద్వారా నలుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదోని నియోజకవర్గంలో నాలుగు రోజులు కలిపి మొత్తం 1,698 మంది ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. ఇతర జిల్లాల సంబంధించి నాలుగు రోజులు కలిపి 152 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదోని నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 66 మంది దరఖాస్తు చేసుకోగా అందులో ఐదుగురు మరణించగా, ఇద్దరు పెండింగ్, 59 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.


**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **KATEPOGU JAYANNA,** S/o. K. Nagaseshulu, resident of H.No. 25-150G/20, ABM Palem, Indira Nagar, **NANDIKOTKUR,** Nandyal Dist. Andhra Pradesh State,

Name of Political Party : **INDEPENDENT**

Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**

Name of the Constituency : **136, Nandikotkur Assembly Constituency (SC)**

I, **KATEPOGU JAYANNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | | | | |
|---|---|---|---|---|
| a) | **FIR No. with name and address of Police Station concerned** | **Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS** | **Not Applicable** | **Not Applicable** |
| b) | **Case No. with Name of the Court** | **Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur** | **Not Applicable** | **Not Applicable** |
| c) | **Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.)** | **Cr. No. 31/2024 u/s 323, 355 & 427 r/w 34 IPC & 155(3) CrPc of Nandikotkur UPS 2) Cr. No. 266/2020 u/s 34(A) APE Act of Brahmanakotkur PS, Vide CC No. 674/2021 Judicial First Class Magistrate, Nandikotkur** | **Not Applicable** | **Not Applicable** |
| d) | **Brief description of offence** | **Hurt Case, Liquor Case,** | **Not Applicable** | **Not Applicable** |

**Sd/ KATEPOGU JAYANNA**
**136, Nandikotkur Assembly Constituency (SC)**



Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** S/o Shiwarama KrishnaReddy alias Guvvala Sivaramakrishna Reddddy, aged about 43 years, Resident of House No: 1/65, pottipadu Village, koilakuntla Mandal, Nandyal District, Andhra Pradesh - 518134,.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Assembly General Elections -2024**

Name of Constituency: **140-Banaganapalle Assembly Constituency**

I, **SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Executive Magistrate Koilakuntla | Cr No.24/2023, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P. | No charge sheet as it is bindover case and is pending. | U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility. |
| 2. | JFCM, Koilakuntla | CC No. 130/2023 and is pending | Pending | U/ Sec 341, 353 r/w 34 IPC wrongfully restrains, Criminal force to deter a public servant from discharge of his duty |
| 3. | JFCM, Koilakuntla | PT vide STC No. 273/2022, Koilakuntla Police Station, Koilakuntla Village and Mandal, Nandyal Dist. A.P. | Pending | U/Sec 9(1) APG ( Gambling) Act Found gaming or reasonably suspected to be gaming in any public street |
| 4. | Sub Divisional Executive Magistrate cum RDO, Nandyal | M.C. No.01/2021 dated on 23.09.2021 by the RDO Nandyal | Pending | U/Sec 107 Cr.P.C. Commit a breach of the peace or disturb the public tranquility. |

**Sd/- SUBBAREDDY alias GUVVALA SUBBA REDDY**
**140-Banaganapalle Assembly Constituency**

# కమ్యూనికేషన్, ఆంగ్లంలో మాట్లాడటం కీలకం

**జి.పుల్లయ్య కాలేజీలో కాగ్నిజెంట్ హెచ్ ఆర్ మేనేజర్**

**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్లంలో అనర్గలంగా మాట్లాడటం చాలా ముఖ్యమని కాగ్నిజెంట్ హెచ్ఆర్ మేనేజర్ జితేంద్ర సింగ్ సూచించారు. కర్నూలు వెంకయపల్లిలోని జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ హెచ్ఆర్ మేనేజర్ జితేంద్ర సింగ్‌తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జితేంద్ర, కమ్యూనికేషన్ ఎక్సలెన్స్ ద్వారా బిటెక్ విద్యార్థులు పొందగలిగే లాభాలను గురించి వివరించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యార్థికైనా కమ్యూనికేషన్, ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్, , ఆంగ్లం అనర్గళంగా మాట్లాడగలిగితే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు వాటిని పెంపొందించుకోవడానికి ఏ కార్యక్రమాలు చేయాలో షెడ్యూల్ వేసి పిపిటి ద్వారా వివరించారు.. ప్రిన్సిపల్ డాక్టర్ సి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం, కంపెనీ హెచ్ఆర్ మేనేజర్లను కళాశాలకు ఆహ్వానించి తద్వారా కంపెనీలు విద్యార్థుల నుండి ఎటువంటి నైపుణ్యాలు కోరుకుంటున్నాయో తెలుసుకోగలమని, అందుచేతనే ఇటువంటి కార్యక్రమాలు కళాశాలలో చేపడుతున్నామన్నారు. విద్యార్థులు వీటిని ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం ప్లేస్మెంట్ ఆఫీసర్ జశ్వీందర్ కౌర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి. సునీత, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

కాగ్నిజెంట్ హెచ్ ఆర్ మేనేజర్ జితేంద్ర సింగ్‌ను సన్మానిస్తున్న జి.పుల్లయ్య కాలేజీ హెచ్ఆర్ విభాగం

## అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి

**మిడుతూరు :** మీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిలు ప్రజలను కోరారు. గురువారం మండలంలోని కలవందలపాడు, మాస్ పేట, కనుమూరు, బన్నూరు, చౌట్కూరు, నాగలోటి, పైపాలెం, దేవనూరు, చింతలపల్లి, కాజీపేట, మిడ్తూర్‌లలో రోడ్ షో కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి దారాసుధీర్‌కు, ఎంపీ అభ్యర్థి పోచం బ్రహ్మానంద రెడ్డికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి మండల కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, బన్నూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఆవు మృతి

**ప్రజాశక్తి-మద్దికేర**

మద్దికేర మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర దాదాపు రూ.60000 విలువ చేసే ఆవు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే తూర్పు విష్ణువర్ధన్ యాదవ్‌కు చెందిన ఆవు విద్యుత్ ట్రాన్స్ఫారం కి ఆనుకొని వెళుతూ ఉండగా కిందుకు వేలాడి ఉన్న విద్యుత్ వైర్లు ఆవుకు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందిందని రైతు తెలిపారు. గతంలో అనేకసార్లు విద్యుత్ అధికారులకు మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో అనేక విద్యుత్తు బయలు వేలాడుతూ ఉన్నప్పటికీ పట్టించుకుంటారో లేదో వేచి చూడాలి.

## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కొరత రానివ్వం: ఎంపిడిఒ

**ప్రజాశక్తి-సి బెళగల్**

సి బెళగల్ మండలంలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వినియోగానికి సౌకర్యాలు కొరత రానివ్వమని ఎంపిడిఒ శకుంతల పేర్కొన్నారు. గురువారం బ్రాహ్మణ దొడ్డి, మారందొడ్డి, చింతమాను పల్లి, బురాన్ దొడ్డి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ నిర్వహించారు. ఇక్కడే వృద్దులకు, వికలాంగులకు ర్యాంపులు ఏర్పాట్లు చేశామని, మిగిలిన ఓటర్లకు సజావుగా ఓటు వేసేకొనేందుకు తాగు నీరు, వైద్యం, సలహా కేంద్రాలు వంటివి అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## కాటసాని గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి - పాణ్యం**

పాణ్యం అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్ రెడ్డిని మరోసారి గెలిపించాలని వైసిపి నాయకులు గురువారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బద్రి నాథ్ రావు, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపిపి హుస్సేన్ బీ పాల్గొన్నారు.

## 12 మంది వాలంటీర్లు రాజీనామా

**ప్రజాశక్తి - అవుకు**

అవుకు మండలంలోని మంగంపేట సచివాలయ పరిధిలో ఉన్న 12 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో మల్రెడ్డికి అందజేశారు. ఎంపిడిఒ వారి రాజీనామా పత్రాలను ఆమోదించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - బనగానపల్లె**

పట్టణంలోని అవుకుమెట్ట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సంజామల మండలం ముక్కమళ్ళ గ్రామానికి చెందిన నారాయణరెడ్డి (60) మృతి చెందినట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో నారాయణరెడ్డి మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కుట్రలను భగ్నం చేద్దాం

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

కూటమి నాయకుల పచ్చ కుట్రలను ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ప్రజలు భగ్నం చేయాలని వైసిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నంద్యాల అభివృద్ధికి ప్రజలు సహకరించి మరోసారి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఆశోక్ రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత వెంకటరామిరెడ్డి, దినేష్ రెడ్డి, మాధవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అమీర్ ఖాసిం, గంగుల జనార్ధన్రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

**10వ వార్డులో నాగిని రవి సింగారెడ్డి ప్రచారం :** నంద్యాల పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో వైసిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి గెలుపును కోరుతూ ఆయన సతీమణి నాగిని రవిసింగారెడ్డి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీగా అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ కత్తి శంకర్, విజయ్, మక్బుల్, మన్సూర్, పాంషావలి తదితరులు పాల్గొన్నారు.

Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **B.C. RAMANATHA REDDY** S/O GURREDDY, H.No. 10 - 88, Near Old Bus Stand, B.C. Gurreddy Colony, Banaganapalle Village, Banaganapalle Mandal, Nandyal District,.

Name of political party: **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Parliament General Elections -2024**

Name of Constituency: **17- Nandyal Parliament Constituency**

I, **BC Ramanatha Reddy** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFCM Court, Banaganapalle | Fir No.206/ 2018 P.S. Banaganpalle Banaganapalle Village & Mandal, Nandyal Dist | Pending | Section 324 r/w S34 of IPC One Shaik Gounda Hussain Basha @ Gorae Basha , who is a driver of campaign chariot of YSRCP Party candidate lodged complaint that myself along with some others have beaten him with sticks, hands and legs. |

Sd/- B.C. RAMANATHA REDDY
17- Nandyal Parliament Constituency

Format C-1

**Declaration about Criminal Cases**

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar** D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**

(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Junior Civil Judge Court Koilakunta. | C.C.150/2023, 23/02/2023. | pending | Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons. |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

Sd/- Dara Sekhar
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

# సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ను గెలిపించండి

- పాణ్యం మండలంలో విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి - పాణ్యం**

ఇండియా వేదిక తరపున పాణ్యం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌కు ఓటు గెలిపించాలని సిపిఎం, సిఐటియు, రైతు సంఘం నాయకులు ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని నెరవాడ, బలపనూరు, కౌలూరు, భూపనపాడు, గోనవరం, ఆలమూరు, కొణిదేడు, పాణ్యం గ్రామాలలో నాయకులు విస్తతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు, సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్‌లు పాల్గొన్నారు. సుగాలి మెట్ట, పాణ్యం బోయ పేట, చాకలి పేట, ఎస్‌సి కాలనీలలో తాగునీటి సమస్యను ప్రజలు గౌస్ దేశాయ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కబ్జాల కాటసాని పాణ్యం నియోజకవర్గానికి ఏమీ చేయలేదని, అభివృద్ధి కుంటు పడిందన్నారు. బడుగులు, బలహీన వర్గాలు తీవ్ర అణచివేతకు గురి అయ్యాయరని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సోలార్‌లో నష్ట పోయిన రైతులకు తగిన న్యాయం చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, గ్రామాల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాని హామీనిచ్చారు. ఇక కాటసాని ఆగడాలు సాగవన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ శంకరయ్య, గౌస్, రైతు సంఘం నాయకులు రామచంద్రుడు, సుబ్బరాయుడు, ఎల్లయ్య, సురేష్, ప్రసాద్, ప్రజానాట్యమండలి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌దేశాయ్, ధనలక్ష్మి తదితరులు

## సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా

# ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తాం : బుడ్డా

**ప్రజాశక్తి - ఆత్మకూర్**

సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని శ్రీశైలం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం నల్ల కాలువ, కొత్త రామాపురం, కరివేన గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదని, అయితే వైఎస్ఆర్సిపికి చెందిన అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సాధించినట్లు కరపత్రంలో ముద్రించుకొని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఐదు సంవత్సరాల ఎమ్మెల్యే పదవీ కాలంలో సిద్ధాపురం ప్రధాన పంట కాలువలను పూర్తి చేయలేని వ్యక్తి శిల్పా మూడుకార్ల పంటకు నీళ్ల ఇస్తున్నానని ప్రకటించుకోవడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే సిద్ధాపురం చెరువు కింద ఉన్న అన్ని గ్రామాలలోని పంట పొలాలకు సాగునీరు అందిస్తానని హామీనిచ్చారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నల్ల కాలువ గ్రామ సర్పంచ్ వెంకటరమణ, వైసీపీ నాయకుడు దోన రెడ్డి తన అనుచరులతో టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండవాలు కప్పి బుడ్డా రాజశేఖర్ రెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు.

**బండి ఆత్మకూర్ :** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే టిడిపి ఆవిర్భ వించిందని శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సంత జుటూరు, బండి ఆత్మకూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్లో టిడిపి సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, బండి ఆత్మకూరు మాజీ జెడ్పిటిసి తులసమ్మ, సీనియర్ నాయకులు ముమ్మడి నాగేంద్రారెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, సంత జూటూరు సర్పంచ్ ఎలగల రామచంద్రుడు, బైరెడ్డి సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్, జాలే నందయ్య, క్లస్టర్ టిడిపి అధ్యక్షుడు కంచర్ల చిన్న లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - బనగానపల్లె**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవుకుకు చెందిన వైసిపి నాయకులు టిడిపిలో గురువారం చేరారు. అవుకులోని కోట ఏరియాకు చెందిన వెంకటేశ్వర్లు, శివ, అసదుల్లా, బషీర్, ఇమామ్, హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్, అల్లం బాలాంజనేయులు, రామకృష్ణలు వైసిపిని వీడి బిసి ఇందిరా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ అవుకు పట్టణం టిడిపికి కంచుకోటగా మారుతుందన్నారు రోజురోజుకు టిడిపిలో చేరే వారి సంఖ్య పెరుగుతుందని, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు.

బిసి ఇందిరా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

# గ్రామాల పేర్లు తెలియని మీకు అభివృద్ధి తెలుసా..?

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**ప్రజాశక్తి - బేతంచెర్ల**

'డోన్ నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని గ్రామాల పేర్లు కూడా తెలియవు. మీకు అభివృద్ధి గురించి తెలుసా' అని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డినుద్దేశించి అన్నారు. 'కన్నతల్లి లాంటి నీ గ్రామం లద్దగిరికి సరైన రోడ్డు వేసుకోలేని మీరు డోన్ నియోజకవర్గం ఏ విధంగా అభివద్ధి చేస్తారు' అని ప్రశ్నించారు. గురువారం బేతంచెర్ల పాత బస్టాండ్‌లో నగర పంచాయతీ ఛైర్మన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలోని వైసిపి కార్యకర్తలు, నాయకులు వైసిపి కార్యాలయం నుండి పురవీధుల గుండా భారీ ర్యాలీ ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ ఎస్ మూర్తి జావలి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వరకు చేపట్టారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ అభివృద్ధి ఏంటో కళ్ళ ముందు కనపడే విధంగా అభివృద్ధి చేసిన వైసిపిని ఆదరించి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ పోచ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరు మంత్రి బుగ్గన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

# ద్రోణాచలం ఓటరు తీర్పు ఎటు

- అభివృద్ధికి ఓటేస్తారా సెంటుమెంటుకా..!
- ఆర్థిక మంత్రికి నల్లేరుపై నడకేనా..?

**ప్రజాశక్తి-కర్నూలు ప్రత్యేక ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల్లో ద్రోణాచలం ప్రజల తీర్పు ఎలా ఉంటుందోనని చర్చనడుస్తోంది. రూ.3 వేల కోట్లతో నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గనకు ఓటేస్తారా? లేక గతంలో మానాన్న, నాభార్య అభివృద్ధి పనులు చేశారు. ఇప్పుడు నాకూ ఓటేసి గెలిపించండని ప్రచారం చేస్తున్న కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డికా, ఇండియా వేదిక అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ గార్లపాటి మద్దిలేటి స్వామికా అని అనుకుంటున్నారు. అభివృద్ధి గురించి వైసిపి చెబితే , టిడిపి మాత్రం సెంటుమెంటు, అభిమానం గురించి ప్రస్తావిస్తున్నారు.

అయితే ముందు ద్రోణాచలం అన్నారు. అదెక్కడిదని అనుమానం రావట్లేదా? వస్తుంది.. ఎందుకంటే ఈకాలం వాళ్లకు ఆపేరు తెలియకపోవచ్చు... నాకు కూడా అనుమానం వచ్చింది. అయితే కొద్దిగా దాని పూర్వకథ చెబుతావినండి.....ఓ చారిత్రాత్మక కథనం ప్రకారం..పాండవుల గురువు ద్రోణాచార్యుడు తీర్థయాత్రలకు పోతూ డోన్ ప్రాంతానికి చెందిన కొండశిరంపై కొంతసమయం బసచేశారట...ఈ చరిత్ర సంస్మరణార్థం ఈ ప్రాంతానికి 'ద్రోణపురి' అనే పేరు వచ్చిందట...కాలానుగుణంగా ఆపేరు ద్రోణాచలంగా మారిందట...ఇప్పుడు మనం పిలిచే డోన్ చారిత్రాత్మక పట్టణం పాతపేరు ద్రోణపురి అన్నమాట...బ్రిటిష్ కాలంలో దీని పేరు ' డోన్ ' స్థిరపడింది. ద్రోణపురి, ద్రోణాచలం, డోన్ పేర్లుగా ఈ పట్టణానికి పేరుంది. గతంలో మాజీ రాష్ట్రపతి నీలంసంజీవరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.

ఇంతటి ఘనకీర్తి ఉన్న ఈ డోన్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటి సారి 2014లో టిడిపి అధికారంలో ఉండగా పిఎసి ఛైర్మన్‌గా పని చేశారు. అప్పుడు అభివృద్ధికి అంతగా అవకాశాలు రాలేదు. రెండోసారి 2019లో మాత్రం రాష్ట్రంలోనే డోన్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు రాబట్టారు. రూ.3వేల కోట్లకు పైగా అంటే అంతచిన్న విషయం కాదు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మూడింటికి తగిన ప్రాధాన్యత ఇచ్చి పనులు చేశామని మంత్రి బుగ్గన ప్రచారం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి ఉండాల్సిన హంగులన్నీ సమకూర్చానని అంటున్నారు. కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి వాళ్ల సొంతూరుకు రోడ్డు కూడా వేయించలేదు. డోన్‌నియోజకవర్గంలో ఏ ఊరు ఎక్కడుందో తెలియని వారు అభివృద్ధికి సహకరిస్తారా ఆలోచించండని ప్రజలను కోరుతున్నారు.

మరి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాత్రం మానాన్న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నాభార్య సుజాతమ్మ డోన్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనేక పనులు చేశారు. ఓట్లేయండి అంటున్నారు. ఉమ్మడి జిల్లాకే పెద్దాయన గా పిలిచే కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అంటే నీతిమంతుడు అనే గౌరవం ఉంది. అయితే ఆయన కాంగ్రెస్‌పార్టీ వీడి టిడిపిలో చేరాక పెద్దాయన పేరు చెప్పుకునేందుకు కొంత జంకుతున్నారు. అయిన వారి పూర్వీకుల సెంటుమెంటుతో కొందరు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. చంద్రబాబు సభకు భారీగా జనాన్ని తరలించారు. దీంతో మంత్రిపై గెలుస్తామనే నమ్మకానికి వచ్చామంటున్నారు. కానీ ఒకింత అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క టిడిపిలోకి రావడం ఆ టిడిపి బిజెపితో పొత్తుపెట్టుకోడం. ముస్లిములు ఓటేస్తారో లేదో అనే అనుమానం టిడిపి కార్యకర్తల్లో మొదలయిందంటున్నారు. ఇక్కడ ఓడి పోతే పెద్దాయన పేరు కూడా పోతుందేమోనని శక్తి యుక్తులను ప్రయోగిస్తున్నారు. ఆయన వయస్సులో పెద్దకావడం వల్ల తిరగలేరని కుటుంబ సభ్యులందరినీ రంగంలోకి దింపారు. కుమారుడు, కూతురు, దేశ విదేశాల్లో ఉన్నవారంతా డోన్‌ను చుట్టుముట్టారని అనుకుంటున్నారు. టికెట్ ఖరారయిన వెంటనే డోన్‌లో ఇల్లు కూడా కొన్నారు. ప్రచారం మాత్రం గట్టిగా చేస్తున్నారు.

వైసిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి స్వామి

**ఇండియావేదిక, కాంగ్రెస్ మేనిఫెస్టో తోడువుతుందని కాంగ్రెస్ అభ్యర్థి**

కాంగ్రెస్ అభ్యర్థి డోన్ మండలం మల్కాపురం గ్రామాని చెందిన డాక్టర్ గార్లపాటి మద్దిలేటిస్వామి 2000 సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా, డోన్ నియోజకవర్గ సమన్వయకర్తగా పని చేస్తున్నారు. ఆయన మంచి విద్యావంతుడు పిహెచ్‌డి వరకు చదువుకున్నారు. ప్రస్తుతం న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఇండియా వేదిక తరుపున సిపిఎం, సిపిఐ ఇక్కడ బలమైన కార్మిక సంఘాల నాయకులు ఉన్నారు. నాపరాయిపరిశ్రమ, సున్నబట్టీలు ,సిలికాన్ తదితర ఖనిజాలు ఉన్న ఏరియాడోన్, మైనింగు కాలేజీ నిర్మాణానికి , నాపరాయి, సున్నంబట్టిలలో పని చేసే కార్మికుల పక్షాన సిఐటియు, ఎఐటియుసి నాయకత్వంలో ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది. ఇండియా వేదిక అభ్యర్థి డాక్టర్ జి.మద్దిలేటి స్వామి ఇవన్ని అనుకూలిస్తాయంటున్నారు.

ఓటర్ల తుది జాబితా ప్రకారం డోన్ నియోజకవర్గంలో మొత్తం 2,24,111 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,10,457 మంది పురుష ఓటర్లు, 1,1,3,585 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 69 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వారంతా ఎటు ఓటు వేస్తారో చూడాలి అభివృద్ధిగా సెంటుమెంటుగా , టిడిపి, వైసిపిని ఓడించండని ప్రచారం చేసే ఇండియా కూటమి అభ్యర్థికి ఓట్లేస్తారా వేచి చూడాలి మరి...

# వైసిపిలోకి టిడిపి నాయకులు

**ప్రజాశక్తి - ఎమ్మిగనూరు**

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్ సమక్షంలో టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. గురువారం గోనెగండ్ల మండలం మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తిప్పనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పి.నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచి చాకలి మల్లికార్జున, చాకలి రంగన్న, చాకలి రఘు, చాకలి మర్లజర్, తలారి జయరాముడు, కురువ శ్రీరాములు, లాల్ బాషా, జయప్ప, మాజీ సర్పంచి హనుమంతు, నరసింహుడు, రాజబాబు, సుదర్శన్, జయరాజ్‌తో పాటు సుమారు 300 మంది టిడిపిని వైసిపిలో చేరారు. శ్రీరామి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పెద్దారెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**వైసిపిలోకి టిడిపి హెచ్.కైరవాడి నాయకులు**

వైసిపి కార్యాలయంలో బుట్టా రేణుక, బుట్టా పతుల్ సమక్షంలో హెచ్.కైరవాడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రంగుల్ బాష, మహబూబ్ బాష, కురువ హనుమంతు, కురువ లక్ష్మన్న, దేవరాజు, ఈ.రాజు, వడ్డే వీరేష్, అల్లాబకాష్, పెద్ద బంద, గఫూర్‌తో పాటు సుమారు 300 మంది టిడిపిని వీడి వైసిపిలో చేరారు. గోనెగండ్ల మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి, యూత్ నాయకులు బందే నవాజ్, మోహన్ రెడ్డి, బి.శ్రీనివాసులు, ఎంపిటిసి పులికొండ పాల్గొన్నారు.

వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

**ఆదరించండి : బుట్టా రేణుక**

పట్టణంలో శివనగర్ బోర్డు దగ్గర 4, 5, 6, 7వ వార్డులు, ఎంబి చర్చి దగ్గర 7, 8వ వార్డులు, కుర్ని కల్యాణ మండపం ఎదురుగా 18, 19, 20, 21వ వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సభల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్, వైసిపి మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. బుట్టా సాహితీ పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో డాక్టర్ సతీష్

**ప్రజాశక్తి - గూడూరు**

కోడుమూరు మండలం ఎర్రదొడ్డి, చీలబండ గ్రామాలలో కూడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఇంటింటికి ప్రచారం నాయకులు మాట్లాడుతూ గతంలో జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పూర్తిగా నెరవేర్చిన ఘనత జగన్‌దని అన్నారు.. అలాగే ఇప్పుడు ఇచ్చిన మేనిఫెస్టో కూడా పూర్తిగా అమలు చేసే దమ్మున్న నాయకుడు జగన్ అన్నారు.. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపలబ్ధి పొందిందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరికీ మంచి చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. చంద్రబాబు చేస్తున్న కుట్రలు ప్రజలంతా గమనించాలని, అవ్వ తాతలకు నేరుగా ఇంటికి వస్తున్న పెన్షన్ డబ్బులను రాకుండా కేసులు వేసి రాక్షస ఆనందం పొంది వికలాంగులు, అవ్వ తాతలను కార్యాలయాల చుట్టూ తిరిగేలా చేసిన చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు..ఈనెల13న నిర్వహించే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యను గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# అభివృద్ధిలో అగ్ర భాగాన ఉంచుతాం

- వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి - చిప్పగిరిలో భారీ ర్యాలీ
- ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ మసాలా పద్మజ, వైకుంఠం మల్లికార్జున చౌదరి, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ

**ప్రజాశక్తి - చిప్పగిరి**

మండల ప్రజలంతా ఏం ఆశిస్తున్నారో తనకు తెలుసునని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిప్పగిరి మండలం అగ్రభాగాన ఉండేలా అభివృద్ధి చేసి తీరుతానని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి తెలిపారు. గురువారం వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి సురేష్ రెడ్డి, గుంతకల్లు ఆర్‌టి హాస్పిటల్ అధినేత కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచి గోవిందరాజులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ సర్కిల్ దగ్గర నుంచి బోగేశ్వరస్వామి దేవాలయం వరకు అశేష జన వాహిని మధ్య ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి, వైకుంఠం మల్లికార్జున చౌదరి హాజరయ్యారు. వారందరిని అభిమానులు గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హంద్రీనీవా కాలువకు అధికారికంగా ప్రత్యేక తూము ఏర్పాటు చేస్తే చిప్పగిరితోపాటు చాలా గ్రామాల ప్రజలు సంతోషిస్తారని తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. నగరడోనా రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకొని సాగునీరు అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో డ్రెయినేజీతో కూడిన సిసి రోడ్లు వేసేందుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైస్ ఎంపిపి నరసింహులు, కో కన్వీనర్ సత్తిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు సర్వర్‌ఖాన్, సర్పంచులు ప్రేమ్ కుమార్, భీమ, ఎంపిటిసిలు సుంకన్న, భీమలింగ, మాజీ ఎంపిపి భీమ లింగప్ప, విక్రాంత్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గిరి, ధర్మేంద్ర, యూత్ మండల అధ్యక్షులు పెద్దన్న, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, జూటూరు లాలూ స్వామి, ధనుంజయ, కుందనగుర్తి దివాకర్ రెడ్డి, కేదార్‌నాథ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర, షేకన్న, దామోదర, జహీర్, గురునాథ, సేనాపతి, సతీష్, నాగప్ప, ఓబులేసు, లోకనాథ్, హేమంత్, మహానంది, గుమ్మనూరు శీన పాల్గొన్నారు.

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న అభ్యర్థి విరుపాక్షి

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తాం

- కాంగ్రెస్‌లో చేరిన సాంబగల్ వాసులు

**ప్రజాశక్తి - ఆదోని**

ఆదోని నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో వైసిపి నుంచి సాంబగల్ 20 మంది గ్రామ వాసులు కాంగ్రెస్‌లో చేరారు. రమేష్ యాదవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలో బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అప్పట్లోనే బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పాలకుల అసమర్థత కారణంగా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత తీరాలన్నా, ఉపాధి హామీ చట్టం కింద పనులు సమృద్ధిగా దొరకాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. దేశ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం, పట్టణంలో రోడ్ల వెడల్పు, పట్టణ ప్రజల నీటి అవసరాల నిమిత్తం మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం, పబ్లిక్ ప్రదేశాల్లో టాయిలెట్ల నిర్మాణం చేయిస్తామని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉట్టిపడేలా పార్కుల నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇప్పటికే టిడిపి, వైసిపిల పట్ల ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ఆంధ్రాకు చేసిందేమీ లేదన్నారు. ప్రత్యేక హోదా, కడప ఉక్కు, రైల్వే జోన్ వంటి హామీలను రాబట్టడంలో ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని విమర్శించారు. అంతకు ముందు ఎల్ఐసి కార్యాలయం ఏరియా, ఇందిరానగర్, ఎరుకుల కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు దిలీప్ ధోకా, మారుతి, సాయినాథ్, రామకృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు పిఎస్.గోపాల్, తిప్పన, కృష్ణమూర్తి, నాగేంద్ర, సిపిఐ నాయకులు కల్లుబావి రాజు, సుదర్శన్, నరసప్ప, హుస్సేనప్ప యాదవ్ ఉన్నారు.



కండువా కప్పి ఆహ్వానిస్తున్న రమేష్ యాదవ్

## ఇంటి వద్దకే పింఛన్లు కావాలంటే

# వైసిపిని గెలిపించండి : ఎమ్మెల్యే కాటసాని

**ప్రజాశక్తి - బనగానపల్లె**

ఇంటి వద్దకే పింఛన్లు, సంక్షేమ పథకాలు కావాలంటే మరోసారి వైసీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కోవెలకుంట్ల పట్టణంలో ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

**మైనార్టీ మహిళలు వైసిపిలో చేరిక :** బనగానపల్లె ట్టణంలోనిఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో బీసీ కాలనీ, ఎన్జీవోస్ కాలనీలకు చెందిన మైనార్టీ మహిళలు వైసీపీలో గురువారం చేరారు. మహమ్మద్ హాబిబ్ ఖాతున్, షేక్ బిబి,షేక్ కరిష్మా, అమ్ములు, మున్ని, ఫైజూన్ ,ఓబులమ్మ షబానా, ముస్లిం మైనార్టీ మహిళలు టిడిపిని వీడి కాటసాని జయమ్మ సమక్షంలో వైసీపీలో చేరారు. అలాగే మహమ్మద్ రసూల్ ఖాన్, మహమ్మద్ నాసిర్ ఖాన్, బాలాజీ ఆచారి, మహేష్, సిరాజ్, భాస్కర్, సుబ్బరాయుడు, నాగేంద్ర, బాలకృష్ణ, శేఖర్, సురేష్, లారీ భాష, తదితర 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. వీరికి వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జిఎం ఆరీఫ్, జిఎం నజీర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

**మామ గెలుపు కోసం కోడలు ప్రచారం :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి గెలుపు కోసం కోడలు కాటసాని మేధా శ్రీ రెడ్డి గురువారం పట్టణంలోని ఈద్గా నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బలక్ష్మమ్మ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గరుడ దీవెనమ్మ, వైసిపి నాయకులు బాలు, గౌండ కంబగిరి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# టిడిపితోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యం : టంగుటూరి శీనయ్య

మాట్లాడుతున్న టంగుటూరి శీనయ్య

**ప్రజాశక్తి - బనగానపల్లె**

టిడిపితోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. టిడిపిలో అన్ని వర్గాల వారికి మంచి చేయడం జరుగుతుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలందరూ టిడిపికి ఓటు వేయాలని, ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శభరినీ కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కాసుల జంగం శెట్టి, ఆయిల్ మురళి, బచ్చు భాస్కర్, శేగు ఎల్లయ్య, వంకదార శేష ప్రసాద్, సీనియర్ న్యాయవాది నాగేంద్ర రెడ్డి, ఖాదర్, తలారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


**Annexure-27**
**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **YERRAGUDI MADHU KRISHNA**
Krishnagiri Village, Banaganapalli Mandal,
Nandyal District. Andhra Pradesh
Political Party : **Independent**
Name of the Election : **General Elections to Legislative Assembly, Andhra Pradesh State - 2024**
Name of the Constituency : **140 - Banaganapalle Assembly Constituency**

I, **YERRAGUDI MADHU KRISHNA** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SL. No | Name of the Court | Case No. & Dated | Status of Case(s) | Sections of the concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | IV Spl Court or SC/ST Cases - Cum VI Adj Court Kurnool. | SC/ST No. 74/2021 FIR No. 497/2020 | Case is Pending | U/S 506, 509 IPCS & 3(1)(8)(5) of SC/ST (POA) Ammindment Act 2015 |

**Sd/ YERRAGUDI MADHU KRISHNA**
**140 - Banaganapalle Assembly Constituency**


## గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

**ప్రజాశక్తి - పగిడ్యాల :** విజ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలని గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ అన్నారు. గురువారం పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి రోజూ గ్రంథాలయా లనికి వచ్చే అలవాటు చేసుకుని వార్తాపత్రికలను, వివిధ రకాల పుస్తకాలను చదివి విజ్ఞానం పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు కథలు చదివించి వాటి నీతిని వివరించారు. క్యారమ్స్, క్రికెట్, రింగ్ బాల్, స్కిప్టింగ్ ఆటలు ఆడించారు. సైన్స్ సబ్జెక్టులో చెవి గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ప్రచారం

**ప్రజాశక్తి - పాములపాడు**

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఈ ఎన్నికల్లో ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సామన్న నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య ,ఎస్సార్ ,రమణ, ఏసేపు, రామ్మూర్తి, రంగస్వామిలు ప్రజలను కోరారు. గురువారం పాములపాడు మండలంలోని వేంపెంట, బానకచర్ల, భానుముక్కల, ఇస్కాల, చెలిమిళ్ళ, లింగాల గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## శ్రీశైలం మల్లన్న హుండీ కానుకలు లెక్కింపు

**ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు**

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను హుండీలలో భక్తులను చెల్లించుకున్న కానుకలను గురువారం లెక్కించారు. దేవ స్థానం ఇఒ పెద్దిరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 12 నుండి మే 8 వరకు 27 రోజులలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 2 కోట్ల 81 లక్షల 51 వేల 743 నగదు లభించిం దన్నారు. అలాగే 212 గ్రాముల 600 మిల్లి గ్రాముల బంగారం, మూడు కేజీల 770 గ్రాముల వెండి, యుఎస్ఏ డాలర్లు 644, మలేషియా రియాల్ 56, సౌదీ రియాల్స్149, యూకే ఫౌండ్స్ 715, యూరోస్ 20, సింగపూర్ డాలర్లు 12, కెనడా డాలర్లు20, ఆస్ట్రేలియా 60, యూఏఈ దిర్హం115, ఖత్తర్ రియాల్17, ల్యాండ్ బత్ 20 హుండీలో లభించాయన్నారు. డిప్యూటీ కార్య నిర్వహణ అధికారిని రమణమ్మ, వసతి విభాగం కార్యనిర్వహణ అధికారి ఐఎన్వి మోహన్, రెవెన్యూ సహాయ కార్యనిర్వాహణ అధికారి డి.మల్లికార్జున రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 12, 13 తేదీల్లో రాజకీయ ప్రకటనలపై ముందస్తు అనుమతి తీసుకోవాలి : కలెక్టర్

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ :** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజుల ముందుగా ఈ నెల 12, 13 తేదీలలో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలకు, ఎంసీయంసి ధృవీకరణ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పత్రికా యాజ మాన్యాలు కూడా ఎంసిఎంసి ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా పత్రికలలో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు.

## రౌడీలు కావాలా..? అభివృద్ధి చేసే నాయకులు కావాలా..?

**- టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి**

**ప్రజాశక్తి - కొత్తపల్లి :** నియోజకవర్గంలో స్థానికంగా ఉంటూ రైతుల సమస్యలను, అభివృద్ధి చేసే నాయకులు కావాలో, సినిమా డైలాగులు చెప్పే రౌడీలు కావాలా ఓటర్లు ఆలోచించు కోవాలని నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. గురువారం కొత్తపల్లిలో ఆమె రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. నిత్యం ప్రజల కోసం, రైతుల కోసం పాటుపడే కుటుంబం బైరెడ్డి కుటుంబ మన్నారు. నంద్యాల ఎంపీగా అవకాశం కల్పిస్తే పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ రాష్ట్ర సెక్రెటరీ మహేష్ నాయుడు, టిడిపి మండల నాయకులు శ్రీనాథ్ రెడ్డి, వెంకట శివారెడ్డి, భాస్కర్ రెడ్డి రామసుబ్బారెడ్డి శివారెడ్డి ఎంపిటిసి అల్లి భాష నాగ శేషన్న యాదవ్ రామకృష్ణారెడ్డి షఫీ వుల్ల మధుసూదన్ రెడ్డి పుల్లయ్య గౌడ్ తెలుగు శివన్న రాజు వెంకటేశ్వర్లు తిక్క స్వామి బిజెపి నాయకులు మల్లెల కృష్ణారెడ్డి శంకర్ గౌడ్ జనసేన నాయకులు నల్లమల్ల రవి ప్రవీణ్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దు : సిఐ

**ప్రజాశక్తి - రుద్రవరం :** ఓటర్లను ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ప్రలోభాలకు గురి చేయవద్దని సీఐ చంద్రబాబు, ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికలను దష్టిలో పెట్టుకొని రుద్రవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించే ఆయా పార్టీలో చెందిన నాయకులు అధికారుల ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని, భయ భ్రాంతులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు ఎటువంటి ప్రచారాలు చేయకూడ దన్నారు.

## వైసిపి అభ్యర్థులను గెలిపించాలి : చైర్మన్

**ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్**

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా పేట 16వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలను గెలిపించాలని కోరుతూ గురువారం ఎన్నికల నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, డి.రమేష్, బాండ్స్ శ్రీను, శీల రమణ, ల్యాబ్ రవి, రాజు గౌడ్, మాక రాజు, బైసాని సురేష్ గుప్తా, శంకర్ రావు సచివాలయ కన్వీనర్ చింతా నాగేంద్ర, శంకర్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే గ్రామాలు అభివృద్ధి

**ప్రజాశక్తి - మిడుతూరు :** టిడిపి అధికారంలోకి రాగానే పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చేరుకుచర్ల, చౌటుకూరు గ్రామాలలో వారు రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## రౌడీయిజం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు : వైసిపి

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

దౌర్జన్యం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఓటుతో బుద్ధి చెబుతారని, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేటట్టు చూడాల్సిన బాధ్యత పోలీసులు, ఎన్నికల అధికారులు తీసుకోవాలని వైకాపా తాలూకా నాయకులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దొర్నిపాడు మండలం డబ్ల్యూ.కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఘటనపై ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో టిడిపి దారుణంగా తయారైందని, ప్రజాస్వామ్య బద్ధంగా తాము ప్రచారం చేస్తుంటే మహిళలని చూడకుండా టీడీపీ వాళ్లు జుట్టు పట్టుకొని దాడి చేశారన్నారు. ప్రజల్ని తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, రౌడీలకు, గుండాలకు ఓటు వేయవద్దని కోరుకుంటున్నానన్నారు.


**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **DASARI CHINNA LINGAMAIAH**
S/o. Late Dasari Kanakamaiah
resident of H.No. 28-5F1, Chaboli Road,
Noonepalli, Nandyal,
Andhra Pradesh State, Pin code: 518411
Name of Political Party : **INDEPENDENT**
Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**
Name of the Constituency : **139, Nandyal Assembly Constituency**

I, **DASARI CHINNA LINGAMAIAH** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | | | | |
|---|---|---|---|---|
| a) | FIR No. with name and address of Police Station concerned | 1. FIR No. 198/2016<br>2. FIR No. 37/2019<br>3. FIR No. 397/2022<br>4. FIR No. 237/2023 | Nandyal II Town PS<br>Nandyal I Town PS<br>Nandyal Thaluka PS<br>Nandyal II Town PS | Pending<br>Pending<br>Pending<br>Pending |
| b) | Case No. with Name of the Court | 1. J.F.C.M. Nandyal<br>2. SC/ST Court Kurnool<br>3. Pending<br>4. Pending | CC No. 2391/2019<br>SC/ST No. 92/2020<br>Pending<br>Pending | Pending<br>Pending<br>Pending<br>Pending |
| c) | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.) | 1. 323, 324, 506<br>2. 448, 355, 354B, 509, 506 & SC/ST<br>3. 447, 420, 468, 506<br>4. 420, 447, 506 | Pending<br>Pending<br>Pending<br>Pending | Pending<br>Pending<br>Pending<br>Pending |

**Sd/ DASARI CHINNA LINGAMAIAH**
**139, Nandyal Assembly Constituency**

**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **JAHANGIR AHMED SHAIK**
S/o. Shaik Nazeer Ahmed
resident of H.No. 15/192, Khadakpura Street,
Kurnool, Andhra Pradesh State, Pin code: 518411
Name of Political Party : **SOCIAL DEMOCRATIC PARTY OF INDIA**
Name of Election : **House of the People (Lok Sabha)**
Name of the Constituency : **18 Kurnool Parliament Constituency**

I, **JAHANGIR AHMED SHAIK** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | | | | |
|---|---|---|---|---|
| a) | FIR No. with name and address of Police Station concerned | FIR/Cr. No. 44/2021 of Kurnool I Town P.S., Kurnool. | FIR/Cr. No. 677/ 2020 of Kurnool III Town | Not Applicable |
| b) | Case No. with Name of the Court | CC 1493/2022 of Spl. Mobile court, knl | CC 1327/2023 | Not Applicable |
| c) | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.) | 171H, 188 IPC | 188, 290, 341 r/w 34 IPC | Not Applicable |
| d) | Brief description of offence | False Allegation of illegal payments in election & disobedience to order promulgated by Public Servent | False Allegation of disobedience to public order, nuisance, wrongul restraint etc., | Not Applicable |

**Sd/ JAHANGIR AHMED SHAIK**
**18 Kurnool Parliament Constituency**

# వికలాంగుల సంక్షేమానికి సహకరిస్తాం

**- టిడిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్**

**ప్రజాశక్తి - నంద్యాల**

అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల సంక్షేమానికి సహకరిస్తామని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం నంద్యాలలోని జయంత వెజ్ వరల్డ్ ప్రాంగణంలో నంద్యాల ప్రాంత వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సమన్వయకర్త ఎం.పీ.వి. రమణయ్య నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఆర్ఐసి. చైర్మన్ ఎవి.సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏవిఆర్.ప్రసాద్, తాతిరెడ్డి తులసి రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజా రామ్, నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు గౌరీ దేవి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలలో వికలాంగుల సంక్షేమం కోసం నిలబడిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తనను, ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి..

**- కాంగ్రెస్ పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్**

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

గత 15 ఏళ్లుగా కేవలం చుట్టూ ఉన్న ప్రజలకు ఏదో చేయాలన్న లక్ష్యంతో ఉన్నత భవిష్యత్తును వదులుకొని ప్రజాక్షేత్రంలోనే ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె, పెద్ద ఆసుపత్రి సమీపంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సైకిల్ షాపులు, హెూటల్స్‌లలో వారు చేసే పనులను చేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి టిడిపి, వైసిపి అభ్యర్థులు ఏదో చేస్తారని వారిని గెలిపిస్తున్నారని, గెలిచిన తర్వాత ప్రజల వద్దకు వచ్చిన నాయకుడే ఇక్కడ లేరన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మి కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం చేస్తున్నామన్నారు. వైసిపికి ఓటు వేసినా, టిడిపికి వేసినా బిజెపికి వేసినట్టేనని అన్నారు. నంద్యాల ఎంపీ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే నిజమైన అభివృద్ధి ఏమిటో చూపిస్తానని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కూరగాయల అమ్ముతున్న అవ్వతో మాట్లాడుతున్న లక్ష్మి నరసింహ యాదవ్

**కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణా రెడ్డి ప్రచారం**

నంద్యాలలోని కూరగాయల మార్కెట్‌లో కాంగ్రెస్ పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు కోసం ఓటును అమ్ముకోవద్దని, ఐదేళ్ల మన తలరాతను మార్చే ఆయుధం ఓటేనని అన్నారు. ఈ సారి హస్తం గుర్తుకే ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# చేసిన అభివృద్ధిని, మంచిని చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

నియోజకవర్గంలో తాను చేసిన మంచిని, అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని శాసనసభ్యులు, ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల నాని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలో గంగుల నాని రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, గంగుల భరత్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసిన మంచి పనులు చూసి మరొకసారి తనను ఆశీర్వదించాలన్నారు. భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కమిషన్లకు కక్కుర్తి పడేవారిని, గుండాయిజాన్ని ప్రోత్సహించే వారికి ఓటు వేయవద్దన్నారు. విజయ డైరీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ధర్మాన్ని గెలిపించాలన్నారు. డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అఖిల ప్రియను గెలిపిస్తే పూలన్ దేవిలా మన మీదనే పెత్తనం చేలాయిస్తుందన్నారు. కార్యక్రమలో కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైకాపా నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**చాగలమర్రి :** ఆళ్లగడ్డ వైసీపీ అభ్యర్థి గంగుల బీజేంద్ర రెడ్డికి మరోసారి ఘన విజయం అందించి అసెంబ్లీకి పంపాలని వైసిపి నియోజకవర్గ నాయకులు సిద్ధార్థరెడ్డి, ప్రణిత్‌రెడ్డిలు కోరారు. చాగలమర్రి పట్టణం లోని న్యూబిల్డింగ్స్, కూలూరు రస్తా, భవానీ నగర్ తదితర కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపిపి వీరభద్రుడు, జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఉపసర్పంచు సోహెల్, వైస్ ఎంపిపి రఫి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, చక్రం బీడి షబ్బీర్, ఖాదర్‌బాష, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాకు 9 మంది ట్రైనీ ఐపిఎస్‌లు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

ఈ నెల 13న జిల్లాలో జరిగే ఎన్నికలకు సంబంధిచి భద్రతాపరమైన చర్యలు, సాధారణ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకొని శిక్షణ పొందేందుకు 9 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు గురువారం నంద్యాల జిల్లాకు విచ్చేశారు. వారు జిల్లా పోలీస్ కార్యాలయం చేరుకొని ఎస్పీని, ఎన్నికల ప్రత్యేక పోలీసు అధికారి హిమాన్సు శంకర్ త్రివేదిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి రఘువీర్ రెడ్డి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. జిల్లా ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది శిక్షణలో భాగంగా వారిని నంద్యాల సబ్ డివిజన్‌కు అయూష్ పాండె, మానసవీ శర్మ, స్యాముయల్ కేడ్రిక్ నర్రూ, డోన్ సబ్ డివిజన్‌కు గోల్డి గుప్తా, ప్రశాంత్ సురేశ్ దగలే, రోహన్ కేషన్, ఆత్మకూర్ సబ్ డివిజన్‌కు ఆన్ను తటు, నిషా యాదవ్, వైశాలి జైన్‌లను కేటాయించారు.

నంద్యాలకు చేరుకున్న ట్రైనీ ఐపిఎస్‌లు

# వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడండి

**- రోడ్ షోలో భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి**

**ప్రజాశక్తి - ఆళ్లగడ్డ**

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి అఖిలప్రియ ప్రజలను కోరారు. గురువారం సిరివెళ్ల మండల కేంద్రంలో గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో టిడిపి- జనసేన కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, తాలూకా జనసేన ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఒకసారి తనకు అవకాశం ఇస్తే ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని మరో కోనసీమగా మారుస్తామన్నారు. ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఉమ్మడి అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప, ఉల్లి వెంకటసుబ్బయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

**రుద్రవరం :** ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. మండలంలోని పందిర్లపల్లె అప్పనపల్లె, గోనపల్లె గ్రామాలలో జనసేన నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డితో కలిసి ఆమె రోడ్ షో నిర్వహించారు. కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేశానని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథరెడ్డి ఎర్రం ప్రతాప్ రెడ్డి, జంగా వెంకటేశ్వర రెడ్డి తోపాటు పలువురు టిడిపి జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

రోడ్ షోలో పాల్గొన్న అఖిలప్రియ, జగత్ విఖ్యాత్, ఇరిగెల

**చాగలమర్రి :** ఆళ్లగడ్డ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష కోరారు. పట్టణంలోని 19 బూతులలో ఆరు ఎంపిటిసిలు, ఇన్చార్జిల ఆధ్వర్యంలో 19 మంది ఇన్చార్జులు, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **DR. BYREDDY SHABARI,**
S/o. P. Siva Charan Reddy,
resident of D.No. 1-54-2, Patha Muchumarrri Village, Pagidyal Mandal, Nandyal District, Andhra Pradesh State, Pin code: 518411

Name of Political Party : **TELUGU DESAM**
Name of Election : **House of the people**
Name of the Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **DR. BYREDDY SHABARI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of the Court | Case No. & Dated | Status of Case(s) | Sections of the concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool | Crime No. 40/2021 | Pending for appearance | 147, 323, 506, r/w 149 IPC, 3(1) (r), 3(1) (s), 3(2) (va) SC ST POA ACT |
| 2. | Kothapalli Police Station, Kothapalli Mandal Nandyal District | Crime No.251/2020 | Bound over case | Bound over Under Section 151 Cr.P.C for period six months |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) or order(s) | Description of offense(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

**Sd/ BYREDDY SHABARI**
**Contesting Candidate**
**17-Nandyal Parliamentary Constituency**



**FORMAT C-1**
**Declaration about Criminal Cases**

(As per Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **GOONDLA MALLIKARJUNA,**
S/o. G. Nemaliah,
resident of H.No. 4-8-374/1,
Srigiri Colony, Srisailam,
Andhra Pradesh State,
Pin code: 518101.

Name of Political Party : **National Mahasabha Party**
Name of Election : **General Election to Legislative Aseembly, Andhra Pradesh**
Name of the Constituency : **135, Srisailam Assembly Constituency**

I, **GOONDLA MALLIKARJUNA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | | | | |
|---|---|---|---|---|
| a) | FIR No. with name and address of Police Station concerned | F.I.R. No. 27/2018 Srisailam I Town Police Station | F.I.R. No. 588/ 2020 Balaji Nagar Police Station Nellore | Not Applicable |
| b) | Case No. with Name of the Court | C.C. No. 262/2018, Junior Civil Judge Court Atmakur | C.C. No. 304/2023 Junior Civil Judge Nellore | Not Applicable |
| c) | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section..... of IPC, etc.) | 323, 506(ii), 509 IPC | 420, 406 IPC r/w 34 IPC | Not Applicable |

**Sd/ GOONDLA MALLIKARJUNA**
**135, Srisailam Assembly Constituency**

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి : సిపిఐ

**ప్రజాశక్తి - రుద్రవరం**

జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ ,రైతు సంఘం నాయకుడు బాల నరసింహులు అన్నారు. గురువారం ఎంపీడీవో రామచంద్రకు ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న తరుణంలో పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కనీస అవసరాలైన చల్లని తాగునీటితోపాటు మజ్జిగను ఏర్పాటు చేయాలని, నీడ కోసం గుడారాలను, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ సెక్రెటరీ మధు, జాయింట్ సెక్రెటరీ పాములేటి, సిపిఐ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు మానుకోవాలి : సర్పంచి

**ప్రజాశక్తి - ప్యాపిలి**

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు యాదవ్ నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హుసేనాపురం సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన జెడ్పీటీసీ శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బుధవారం హుస్సేనాపురంలో నిర్వహించిన టీడీపీ ప్రచారంలో నాగేశ్వరరావు యాదవ్ లేనిపోని ఆరోపణలు చేశారని విమర్శించారు. చెప్పుడు మాటలు విని మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా నాగేశ్వర రావు ప్యాపిలి మండలాన్ని అడ్డంగా దోచుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ధనుంజయ శెట్టితదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన : కోట్ల

మాట్లాడుతున్న కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

**ప్రజాశక్తి - ప్యాపిలి**

రాష్ట్రంలో వైసిపి అవినీతి, అరాచక రాక్షస పాలన నడుస్తోందని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దపూదేళ్ల, మెట్టుపల్లె, ఏనుగుమర్రి గ్రామాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి కోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాసులు, తూర్పులింగారెడ్డి, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామసుబ్బయ్య, ప్రసాద్ రెడ్డి, మహేష్, రామదాసు, గోపాల్, వెంకటేష్, రమేష్, సుదర్శన్, సుంకన్న, రామకృష్ణ, రాము, రమేష్ గౌడ్, వెంకటరమణాచారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు నియోజకవర్గంలోని కోళ్లబాపురం, బ్రాహ్మణకొట్కూరు, వీపనగండ్ల, కొత్తపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**

**యం.హలీమ్‌ఖాన్ తండ్రి లేటు** యం.అహమ్మద్దుల్లాఖాన్, ఇంటి.నెం.43-116,రోడ్డు నెం-5, యన్, ఆర్.పేట, కర్నూలు అను నేను 1991 సంవత్సరంలో పాస్‌పోర్టు తీసుకున్నాను. 2019 డిసెంబర్ నెలలో నా హిరో హొండా మోటర్ వాహనం నెం.ఎ.పి.21బి.సి 1145లో కర్నూలు పాతబస్టాండ్‌కు పోవుచుండగా పడిపోయినది. నా పాస్‌పోర్టు రెఫరెన్స్ నెం. HYDU14533391పాత ఫైల్ నెం.7/145333/91 కావున దయఉంచి నా పాస్‌పోర్టు ఎవరికైన దొరకిచో నాకు క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరని ప్రార్థిస్తూన్నాను.

**యం.హలీమ్‌ఖాన్**
తండ్రి లేటు యం.అహమ్మద్దుల్లాఖాన్
ఇంటి.నెం.43-116,
రోడ్డు నెం-5,యన్,ఆర్.పేట,కర్నూలు.
సెల్ నెం.9347981940

## శిల్పా కుటుంబం చేసింది ఏమీ లేదు : ఆర్యవైశ్యులు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాలలో ఆర్యవైశ్యులకు శిల్పా కుటుంబం చేసింది ఏమీ లేదని, టిడిపి హయాంలోనే ఆర్యవైశ్యులకు న్యాయం జరిగిందని పలువురు ఆర్య వైశ్యులు అన్నారు. గురువారం నంద్యాలలోని సౌజన్య కన్వెన్షన్ హాల్లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బైరెడ్డి శబరి, ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి ఏరాస్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి నాయకులు ఖండే శ్యాంసుందర్ లాల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు భవనాసి మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ శిల్పా కుటుంబాన్ని గెలిపిస్తే అన్ని కబ్జాలేనని, కాబట్టి ఆ కుటుంబాన్ని తిరస్కరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరుక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఆర్యవైశ్యుల ఆస్తులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

## స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిపై ఈసికి జనసేన ఫిర్యాదు

**ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్**

నంద్యాలలో స్వతంత్ర అభ్యర్థి రామాయణం హయగ్రీవాచారికి ఎలక్షన్ కమిషన్ గాజు గ్లాస్ గుర్తు కేటాయించిందని, అయితే ఆయన ఎన్నికలకు విరుద్ధంగా గాజు గ్లాసు గుర్తుతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫొటోతో ప్రచారం చేసుకోవడంపై ఎలక్షన్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినట్లు జనసేన, టిడిపి నాయకులు తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవికుమార్, గిరిబాబులు మాట్లాడారు. ప్రజలందరూ గమనించి జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాత్రమేనని, సైకిల్ గుర్తుకు మాత్రమే ప్రజలు ఓటు వేయాలని కోరారు.

Format C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY** S/o Sri. CHINNA USEN REDDY, Aged about 75 years, Resident of House No: 3-548, Ramapuram Village, Owk Mandal, Nandyal District, Andhra Pradesh - 518 122,.

Name of political party : **Independent**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **A.P. Parliament General Elections -2024**

Name of Constituency : **17- Nandyal Parliament Constituency**

I, **IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY** S/o Sri. CHINNA USEN REDDY, (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JUDICIAL FIRST CLASS MAGISTRATE BANAGANAPALLI | CC NO.70/2018 and is pending | Charges not framed | Sec.420- cheating and dishonestly inducing delivery of Property Sec.468 - forgery for the purpose of cheating Sec.506- punishment for criminal intimidation |

IDAMAKANTI VENKATA PAKKIR REDDY alias I.V. PAKKIR REDDY
17- Nandyal Parliament Constituency

FORMAT C-1

**Declaration about Criminal Cases**

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA** S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| SI. NO. | Case NO. And dated | Status of the Case (s) | Section of the concerned and brief description of offence(s). |
|---|---|---|---|
| 1. | SHO of Allagadda Rural P.S. Date of occurrence 01-11-2014 no.158/2014. FIR | Judicial First Class Magistrate Court Allagadda Case transferred Vth Addi District and Sessions Judge Court Tirupati. Summons pending. | u/s 379 IPC and Sec 29(1) (2) (b) of AP Forest Act 1967 and Rule 3 of A.P.Forest Product and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984. |
| 2. | 3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023. | Trial Pending in Asst Sessions Judge Court Allagadda. | u/s 147, 148, 324, 307, r/w 149 IPC. |
| 3. | SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015. | Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending. | u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967 |

Sd/- BARAGODLA HUSSAIN BASHA
134, ALLAGADDA CONSTITUENCY

# నగదు, మద్యం, పంపిణీ పై ప్రత్యేక దష్టి పెట్టాలి

**లిఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్,**
**ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్**

నగదు, మద్యం పంపిణీ చేసి, ఓటర్లను ప్రలోభపరిచే వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్,) ఎక్స్‌పెండిచర్ టీమ్స్‌ను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై జనరల్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎన్నికల వ్యయ పరిశీలకులతో కలిసి ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు సమావేశం నిర్వహించారు.

ఎన్నికల కమిషన్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటోందన్నారు.. చట్టవిరుద్ధమైన నగదు, మద్యం తదితరాల పంపిణీలను అసలు సహించకూడదని ఆమె ఆదేశించారు. ఎంసిసి టీమ్స్ ఎన్నికల కమిషన్ కళ్లు, చెవులు, చేతులుగా ఉంటూ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాలు, బార్లను చెకింగ్ చేసే సమయంలో సీటింగ్ సామర్థ్యాన్ని బట్టి మద్యం అమ్మకాలు ఉన్నాయా లేదా అని కూడా చెక్ చేయాలన్నారు. అదే విధంగా అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకులు సదరు ప్రాంతంలో జరగనున్న నగదు లావాదేవీలను అరికట్టేలా ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల స్లిప్స్ వెనుక హోలోగ్రాం, పిఐఎస్ ఓటర్ స్లిప్స్ ద్వారా యుపిఐ లావాదేవీలు జరిగే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు ఓటర్ స్లిప్స్ పంపిణీ చెయ్యకూడదని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా మాత్రమే ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తామన్నారు. బ్యాంకుల ద్వారా జరుగుతున్న కొత్తగా అనూహ్య యుపిఐ లావాదేవీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సదరు సమాచారాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులకు తెలియజేయాలన్నారు. పోస్ట్ ఆఫీసులకు చెందిన పోస్టల్ ఆర్డర్స్ ద్వారా కూడా నగదు ఏ పోస్ట్ ఆఫీస్ లోనైనా విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉందని వాటి ద్వారా నగదు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున వాటిపై కూడా ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. అంతేకాకుండా చెక్ పోస్టుల వద్ద జిల్లా లోపలికి వచ్చే వాహనాలతో పాటు జిల్లా బయటికి వెళ్లే వాహనాలను కూడా తనిఖీ చేయాలన్నారు. అక్రమ మద్యం, అక్రమ నగదుకు సంబంధించి ప్రతి సమాచారాన్ని అన్ని టీమ్స్ షేర్ చేసుకుంటూ ఉండాలన్నారు. అక్రమ రవాణాకు సంబంధించి నిర్దిష్టమైన సమాచారం ఉంటే అంబులెన్స్, కార్గో బస్సులను పోలీసుల సహకారంతో తనిఖీ చేయాలన్నారు. జిల్లా బోర్డర్ చెక్ పోస్టు దాటిన తరువాత ఇంకొక జిల్లాలో దొరికే అక్రమ నిల్వలపై ఎన్నికల కమిషన్ సీరియస్‌గా పరిగణిస్తుందని, అన్ని ఎంసిసి టీమ్స్ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.

అంతకుముందు జిల్లా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన జిల్లాలో ఎన్నికల సజావుగా జరిగేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ కర్నూలు జిల్లాకు సంబంధించి 7 అసెంబ్లీ స్థానాలు, నంద్యాల పార్లమెంటు సంబంధించి పాణ్యం అసెంబ్లీ స్థానాన్ని కలుపుకొని మొత్తంగా 8 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాకు రెండు బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఒకవైపున తెలంగాణ, ఇంకొకవైపున కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 2204 పోలింగ్ కేంద్రాలను (ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను కలిపి) 1096 ప్రదేశాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి మార్చి 16న ప్రకటన రాగానే అన్ని రకాల ఎంసిసి టీమ్స్‌ను ఏర్పాటు చేసి వారికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చామన్నారు. అదే విధంగా బ్యాంకర్స్‌తో పలుమార్లు సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లాలో సుమారు 20,54,563 లక్షల మంది ఓటర్లు ఉండడం వల్ల రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. 18సం.లు పైబడిన ఓటర్లు, 85 సం.ల ఓటర్లు రాష్ట్రంలో ఎక్కువగా ఈ జిల్లాలో ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నోడల్ ఆఫీసర్లను నియమించి సంబంధిత అధికారుల ద్వారా ట్రైనింగ్, స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఇప్పటి వరకు 3 సిఎపిఎఫ్ కంపెనీలు రిపోర్ట్ చేశాయన్నారు. ఇంకా 7 సిఎపిఎఫ్ కంపెనీలు రేపు రిపోర్ట్ చేస్తాయన్నారు. 3 సిఎపిఎఫ్ కంపెనీల ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు.


Format C-1
(For candidate to publish in Newspapers, News Channels)

**Declaration about criminal cases**

**(As per the Judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **P.G. RAMPULLAIAH YADAV (Lucky 2)**
Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **General Election 2024**
**(HOP- APLA)**
Name of Constituency : **KURNOOL PARLIAMENT**

I **P.G.Rampullaiah Yadav** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details below are about my criminal antecedents:

| (A) Pending Criminal Cases | | | |
|---|---|---|---|
| S. No. | Name of Court | Case No. and Dated | Sections(s) of Acts concerned and brief description of offences (s) |
| 1 | Case not numbered in Court | FIR/Cr.No.5O3 12021 of Kurnool III Town P.S., Kurnool | Allegation Voluntary causing hurt, wrongful confinement. |
| 2 | Case not numbered in Court | FIR/Cr. No.22L/2OL4 of Kurnool III Town PS, Knl | Allegation of criminal trespass, criminal intimidation |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

P.G. RAMPUALLAIAH YADAV
Contesting Candidate Indian National Congress
18- Kurnool Parliament Constituency


## పేదలకు సంక్షేమ పథకాలు అందించాం : శ్రీదేవి

ఎమ్మెల్యే ను సన్మానం చేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-తుగ్గలి**

గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అందువల్ల మరోసారి సిఎంగా జగన్మోహన్ రెడ్డి ఎన్నిక అయ్యేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రజల్ని కోరారు. గురువారం ముక్కెళ్ల, పెండేకల్లు, ఎద్దులదొడ్డి, కోతి కొండ, తుగ్గలి, గిరిగెట్ల, అమీనాబాద్ గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు పెండేకల్ భాస్కర్ రెడ్డి, తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అట్లా బసిరెడ్డి, అట్లా గోపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పని భూషణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రఘురాం రెడ్డి, రామాంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, గిడ్డయ్య, వెంకటేశు, తదితరులు ఎమ్మెల్యే కు మేళ తాళాలు డ్రమ్స్ వాయిద్యాల మధ్య బాణాసంచాలు పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలనకు ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి ప్రజా మన్నలు పొందిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైయస్సార్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ప్రజల్లో జగనన్నకు ఆదరణ పెరుగుతున్న తరుణంలో దుష్ట చతుష్టం ఓర్వలేక పోతుందన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. గత ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదని ఆమె ప్రజలకు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తానని, పొదుపు మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని ఆమె తెలిపారు. అందువల్ల మరోసారి జగనన్నను ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు టి ఎండి ఉషేని, రామచంద్రారెడ్డి , రాతన మోహన్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, ఆర్. హనుమంతు, నాగభూషణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కెఇ.శ్యాంబాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కార్యకర్తలు

# వైసిపికి భారీ షాక్..

**బొందిమడుగులలో100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక**

**ప్రజాశక్తి-పత్తికొండ..**

పత్తికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాలివాహన రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిని వెంకట రాముడు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ ఆధ్వర్యంలో తుగ్గలి మండలం బొందిమడుగులలో 100 వైసిపి కుటుంబాలు పత్తికొండ టిడిపి అభ్యర్థి శ్యాంబాబు టిడిపి కండువా వేసి ఆహ్వానించారు. గురువారం గ్రామస్తులు మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గ్రామంలో తాగునీరు, సిసి రోడ్లు డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన కొనసాగించిందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ. శ్యాం బాబును గెలిపించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కెఇ. శ్యాంబాబు గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల గ్రామస్తులు వడ్డే రంగస్వామి, రంగస్వామి ఆచారి నేసే హనుమంతు తెలుగు శ్రీరాములు జిల్లా వెంకటేశ్వర్లు వాలంటీర్ బ్రహ్మయ్య, వీరాంజనేయులు పాల్గొన్నారు

## పెయింటర్ శివ కుటుంబాన్ని ఆదుకోవాలి

**ప్రజాశక్తి-కర్నూల్ హాస్పిటల్**

పెయింటింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు తీవ్ర గాయాల పాలైన పెయింటర్ శివ కుటుంబాన్ని ఆదుకోవాలని కర్నూలు సిటీ పెయింటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మాబాష, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, నరేంద్ర డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెయింటర్ శివను వారు పరామర్శించారు. నందికొట్కూరులోని పాత బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో పెయింటింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు గాయాలపాలైన శివకు బిల్డింగ్ యజమాని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.తక్షణ సాయం చేయాలన్నారు.

# దేశ భవిష్యత్తును మార్చేవి తరగతి గదులే

**కేంద్రీయ విద్యాలయంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ శంకర్ శర్మ**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

విద్యార్థులను దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేది తరగతి గదిలేనని అలాంటి సమర్థమైన వ్యవస్థ కేంద్రీయ విద్యాలయంలోనే ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మంచి ప్రదేశాలలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఇందులో విద్యార్థులను దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే విధంగా బోధన, శిక్షణ కార్యక్రమాలు ఉంటున్నాయని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తుకు నిజమైన పెట్టుబడులు విద్యార్థులేనన్నారు. .ప్రస్తుతం వేసవి మండుటెండలు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నాయని ఇది కేవలం మానవ తప్పిదాల వల్ల జరిగిన పరిణామమని వివరించారు. వాతావరణ కాలుష్యం మితిమీరి పెరిగిపోవడం వల్ల పర్యావరణం దెబ్బతిని ఓజోన్ పొరదెబ్బతిని వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. చిన్నతనంలోనే విదార్థులకు మంచి అలవాట్లను నేర్పించాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని వివరించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల యోగ, ప్రాణాయామం వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో అంశాలకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఉత్తమ విద్యా బోధనలకు నిలయాలైన కేంద్రీయ విద్యాలయంలో యోగా గురువులను నియమించడం ద్వారా విద్యార్థులకు మరింత ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులను ఆరు నుంచి ఎనిమిది గంటల్లోగా క్రీడల్లో సాధన చేసే విధంగా చూడాలని చెప్పారు.

## కర్నూలు నగర రూపురేఖలు మారుస్తా

**చేనేతల సమావేశంలో టిజి. భరత్**

**ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్**

ఎన్నికల్లో తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చూస్తే కర్నూలు రూపురేఖలను మార్చి చూపిస్తానని టిడిపి అసెంబ్లీ అభ్యర్థి టిజి. భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని హోటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన చేనేత కులాల, వస్త్ర, రెడీమేడ్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిజి. భరత్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలలో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తే కర్నూలును స్మార్ట్ సిటీగా మార్చి చూపిస్తానని తెలిపారు. కర్నూలు నగరాన్ని ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా తన తండ్రి టిజి. వెంకటేష్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన కంటే ఎక్కువగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే టెక్స్టైల్ పార్కు ఏర్పాటుకు సంబంధించి అవసరమైన కృషి చేస్తానని వివరించారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు కూడా పెరిగే అవకాశం ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తన తండ్రి టీజీ వెంకటేష్ ఎమ్మెల్యేగా కొనసాగి ఉండి ఉంటే కియా పార్కు, హైకోర్టు కర్నూలుకు ఎప్పుడో వచ్చేవనిచెప్పారు. కర్నూలులో ఎక్కడ చూసినా తమ మార్క్ అభివృద్ధి కనబడుతుందని వివరించారు. కర్నూలు అభివద్ధికి సంబంధించి తాను ఆరు గ్యారెంటీలు రూపొందించానని, వాటి అమలు ద్వారా కర్నూలు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఇప్పటికైన ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించకపోతే రాష్ట్రంలో బానిసలుగా జీవించాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి చేస్తున్న రాక్షస పాలనను అంతమొందించడానికి టిడిపి బిజెపి జనసేన పార్టీలు కూటమిగా పోటీ చేస్తున్నాయని వివరించారు. అనంతరం చేనేత కులాలు, వస్త్ర రెడీమేడ్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న టిజి. భరత్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తమ సామాజిక వర్గాల తరపున టిజి.భరత్ విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. నగరంలో అభివృద్ధి జరిగిందంటే అదికేవలం ఒక టీజీ కుటుంబం వల్లేనని వివరించారు. కులమతాలకు అతీతంగా అందరూ టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చేనేతల సమావేశంలో మాట్లాడుతున్న టిజి. భరత్

## టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : బిసి జనార్ధన్‌రెడ్డి

**ప్రజాశక్తి - అవుకు**

సూపర్ సిక్స్ పథకాల వలన నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని, అందువలన టిడిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్ధన్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని జూనుంతల, కొండమనాయుడు పల్లె, చెర్లోపల్లి, రామాపురం గ్రామాలలో బిసి జనార్దన్ రెడ్డి ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్ షో కార్యక్రమానికి వచ్చిన బిసికి, విజయభాస్కర్ రెడ్డికి ఆయా గ్రామాలకు ప్రజలు పూలదండలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిసి మాట్లాడుతూ వైసిపికి కంచుకోటగా ఉన్న కొండమీది గ్రామాలలో టిడిపి జెండాలు, కండువాలతో పసుపు మయంగా మారడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవ్వరికీ భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణము కావాలంటే టిడిపి అధికారంలోకి వస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే కొండమీద గ్రామాల రూపురేఖలు మారుస్తానన్నారు. సిమెంట్ రోడ్లు, తాగునీరు, వ్యవసాయానికి నీరు నిరంతరం వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని, పొలాల రస్తాలను అభివృద్ధి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గత కొన్ని రోజుల కిందట బీసీ ఇందిరా రెడ్డి జూనుంతల గ్రామానికి వచ్చినప్పుడు గ్రామంలో నెలకొన్న సమస్యలను చూసి చలించిపోయారని, అధికారంలోకి టిడిపి రాగానే జూనుంతల గ్రామాన్ని బిసి ఇందిరారెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామన్నారు. టిడిపి నాయకులు మోట్లరామిరెడ్డి, నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి జనార్దన్‌రెడ్డిని, విజయభాస్కర్‌రెడ్డికి గజమాలతో సన్మానం

**శివవరం గ్రామంలో బిసి క్షీరా రెడ్డి, బిసి మాధవి ప్రచారం :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే రూ.4000 పింఛను అందిస్తామని బిసి క్షీరారెడ్డి, బిసి మాధవి అన్నారు. మండలంలోని శివవరం గ్రామంలో టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం ఆయన కోడలు బిసి క్షీరా రెడ్డి, తమ్ముని కూతురు బిసి మాధవి ప్రజాగళంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బిసి జనార్దన్ రెడ్డిని, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని ప్రజలను కోరారు.

బిసి ఇందిరను గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

**వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : బిసి ఇందిర**

**బనగానపల్లె :** వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నందివర్గం, నందవరం గ్రామాలలో ప్రజాగళం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ నవరత్నాలతో నవ రత్నాల పేరుతో నవ మోసాలు చేశారని, కరెంటు చార్జీలు, ఆర్‌టిసి చార్జీలు పెంచి సామాన్యల పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి, నందివర్గం మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటయ్య, టిడిపి, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

**ప్రజాశక్తి-పత్తికొండ**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పత్తికొండ మండలం ఆరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని అర్బన్ సిఐ మురళీమోహన్ అన్నారు. గురువారం పత్తికొండ పోలీస్ స్టేషన్ లో ప్రజాశక్తితో పత్తికొండ అర్బన్ సిఐ మాట్లాడారు. పత్తికొండ మండలం పత్తికొండ టౌన్ ,హోసూరు, పుచ్చకాయలమాడ, పులికొండ, పందికోన, అటికలగుండు గ్రామాలను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. 130 మంది పైన బైండోవర్ కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. 13 లైసెన్సుడ్ తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీస్ శాఖ 30(c) సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు ర్యాలీలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలనుకుంటే డిఎస్‌పి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మే 13న గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని అన్నారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాలలో గొడవలు సృష్టిస్తే ఈ నెంబర్ 9121101129 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## ఎన్నికల సిబ్బందికి 120 బస్సులు

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

ఎన్నికల విధుల్లో పాల్గొను సిబ్బంది సౌకర్యార్థ్యం 12న కర్నూలు నుండి పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు ,కోడుమూరు, నియోజకవర్గాలకు ఉదయం నాలుగున్నర గంటలు, ఐదున్నర గంటలు, 6:30 గంటలకు సుమారు 90 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కర్నూలు ప్రజా రవాణా అధికారి టి. శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుండి కర్నూలుకు 30 బస్సులను ఉదయము 4:30 ఐదున్నర, ఆరున్నర గంటలకు నడుపుతామన్నారు. ఎన్నికలలో పాల్గొన్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం ప్రచార వాహనంపై వైసిపి అల్లరి మూకల దాడి

### ఎన్నిల సంఘం స్పందించాలి

**ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్**

పాణ్యం నియోజకవర్గం ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ ప్రచార వాహనంపై వైసిపి అల్లరి మూకలు దాడి చేసి మైకులను ధ్వంసం చేశాయి. సిపిఎం ప్రచారంతో బేంబేలు ఎత్తిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు గురువారం మద్యం సేవించి ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ రకమైన దౌర్జన్యానికి పాల్పడిన అరాచక వ్యక్తులపై తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను, ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.
వైసిపి అరాచకాలకు కాలం చెల్లిందని దౌర్జన్యంతో ఎన్నికల్లో గెలవాలని వైసిపి చేస్తున్న ప్రయత్నాలకు ఇది ఒక మచ్చు తునక అని ప్రభాకర్ రెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రచార వాహనంపై దాడి చేసిన వైసిపి అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.